## ఎమ్మెల్సీ ఎన్నికలకు 11 మంది అభ్యర్థులు ఉపసంహరణ



16లో...


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 14, మే 2024 8 పేజీలు




# ప్రశాంతంగా పోలింగ్

సాయంత్రం ఐదు గంటల వరకు నల్లగొండ లోక్‌సభ స్థానం పరిధిలో 70.36 శాతం మరియు భువనగిరి లోక్‌సభ స్థానం పరిధిలో 72.34 శాతం

### పోలింగ్ ప్రారంభానికి ముందే బారులు తీరిన ఓటర్లు

- మొదటి సారిగా ఓటు హక్కును వినియోగించుకున్న పలువురు యువతీ, యువకులు
- సమస్యాత్మక కేంద్రాల్లో గట్టి బందోబస్తు
- అదనపు పోలీసు బలగాల మొహరింపు
- పోలింగ్ సరళిని పరిశీలించిన అధికారులు

ప్రభాతవార్త, సూర్యాపేట: ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలు పోలింగ్ కేంద్రాల్లో సమయం ముగిసిన తర్వాత కూడా పోలింగ్ జరుగుతుండడంతో పూర్తిస్థాయి పోలింగ్ శాతాన్ని అధికారులు ప్రకటించలేకపోయారు. పూర్తిస్థాయి పోలింగ్ శాతం నేడు ప్రకటిస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు పేర్కొన్న సంగతి తెలిసిదే. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లిన ఓటర్లు అక్కడే ఉండిపోవడంతో కేంద్రాల ముందు గేట్లకు తాళాలు వేసి ఓట్లు వేయించారు. దీంతో పూర్తిస్థాయి పోలింగ్ శాతాన్ని అదికారులు ప్రకటించలేకపోయారు. నల్లగొండ లోక్‌సభ స్థానం పరిధిలో 70.36 శాతం పోలింగ్ నమోదైనట్లు సమాచారం అదేవిధంగా భువనగిరి లోక్‌సభ స్థానం పరిధిలో 72.34 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలుస్తుంది. సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో సాయంత్రం ఐదు గంటల వరకు 71. 41 శాతం పోలింగ్ నమోదైనుట్లు అధికారులు తెలిపారు. పూర్తిస్థాయి పోలింగ్ శాతం నేడు తెలియనుంది.

2వ పేజీలో...

## వెల్లివిరిసిన ఓటరు చైతన్యం

ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు





16లో...





## ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికలు

ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి



16లో...





# ప్రశాంతంగా పోలింగ్

మొదటి పేజీ తరువాయి





ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సోమవారము నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఒకటి రెండు చోట్ల ఈవీఎంలు మొరాయించడం తప్ప అంతటా ప్రశాంతంగా జరిగింది. ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తూ పరిస్థితిని సమీక్షించారు. ఈవీఎంలు పనిచేసే విధానంలో లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దే పనిలో నిమగ్నమయ్యారు. మునగాల మండలంలో ఒక పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించడంతో ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. వెంటనే అధికారులు సమస్యను అధిగమించి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకున్నారు. పోలింగ్ ప్రారంభం నుండి కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఎండ వేడిమి కారణంగా ఉదయాన్నే ఓటు వేయాలని ఉద్దేశ్యంతో ఏడు గంటలకే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. వృద్ధులు, దివ్యాంగులు కూడా ఓటు హక్కు వినియోగించుకున్నారు. వృద్ధులు, దివ్యాంగులకు వీల్ చైర్స్‌ను అందుబాటులో ఉంచారు. ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి వీల్ చైర్స్‌లో వారిని పోలింగ్ కేంద్రం లోపలికి తీసుకెళ్లేందుకు అవకాశం కల్పించారు. కొందరు దివ్యాంగులు నడవలేని పరిస్థితిలో ఉండడంతో ఈ అవకాశం కల్పించారు. పోలింగ్ శాతం నెమ్మదిగా పుంజుకుంది. మధ్యాహ్నానికి పోలింగ్ మరింత వేగవంతమైంది. పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. 100 మీటర్ల పరిధిలో ఎవరిని ఉండనీయలేదు. 144 సెక్షన్ విధించారు. మొబైల్ ఫోన్లను అనుమతించలేదు. మండల స్థాయి అధికారులు, సెక్టార్ ఆఫీసర్లు, పోలీసు ఉన్నత అధికారులు, ప్రత్యేక ఎన్నికల బృందాలు ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తూ పరిస్థితిని సమీక్షించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. నల్లగొండ లోక్‌సభ పోటీ చేసిన అభ్యర్థులు రఘువీర్ రెడ్డి, శానంపూడి సైదిరెడ్డి, కంచర్ల కృష్ణారెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భువనగిరి లోక్‌సభ నుండి పోటీ చేసిన అభ్యర్థులు కిరణ్ కుమార్ రెడ్డి, మల్లేష్, బూర నర్సయ్య గౌడ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రులు నలమాద ఉత్తమ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు జగదీశ్వర్ రెడ్డి, నలమాదా పద్మావతి రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సామేలు, వేముల వీరేశం, బిఎల్ఆర్, జైవీర్ రెడ్డి, సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్మన్ దీపిక యుగందర్ రావు, పలువురు జిల్లా పరిషత్ చైర్మన్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం రే బల్లె గ్రామ మాజీ సర్పంచ్



నరసింహమూర్తి గుర్రంపై స్వారీ చేస్తూ పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, ఎస్పీ రాహుల్ హెగ్డే, ట్రైనీ ఐపీఎస్ రాజేస్ మీనా, అదనపు కలెక్టర్లు ప్రియాంక, లతా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నల్లగొండ కలెక్టర్ దాసరి హరిచందన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా హైకోర్టు న్యాయమూర్తి కునూరు లక్ష్మణ్ గౌడ్, మంజుల దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. భువనగిరి సిపిఎం అభ్యర్థి జహంగీర్, ఖమ్మం నల్లగొండ వరంగల్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, దేవరకొండ ఎమ్మెల్యే సేనావత్ బాలు నాయక్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, తదితరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూర్యాపేటలో వెబ్ కాస్టింగ్, కంట్రోల్ రూమ్‌లో పోలింగ్ సరళిని సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్యరావు సూర్యవంశీ, అదనపు కలెక్టర్ ప్రియాంక పరిశీలించారు. నల్లగొండ లోక్‌సభ స్థానం పరిధిలో 2061 పోలింగ్ కేంద్రాలు, భోనగిరి లోక్‌సభ స్థానం పరిధిలో 2,141 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. రూట్ ఆఫీసర్లు, సెక్టార్ అధికారులు, ఎప్పటికప్పుడు పోలింగ్



కేంద్రాలను నిరంతరము పర్యవేక్షించారు. నిఘా నీడలో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను నియమించారు. తెలంగాణ, తమిళనాడు, అరుణాచల ప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన పోలీసులను రప్పించి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రజలు ఒకచోట చేరకుండా 144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేశారు. గుంపులుగా చేరితే పోలీసులు చెదరగొట్టారు. సూర్యాపేట జిల్లా భక్తలాపురం పోలింగ్ కేంద్రంలో 108 సంవత్సరాల వృద్ధురాలు పాపమ్మ ఓటు హక్కును వినియోగించుకుంది. 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించడంతో మొదటిసారిగా ఎంతోమంది యువకులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేయడంతో తమకెంతో సంతోషంగా ఉందని యువకులు పేర్కొన్నారు. అర్హులను ఓటర్లుగా నమోదు చేసేందుకు ఎన్నికల సంఘము ప్రత్యేక శ్రద్ధ చూపడంతో ఇవ్వ ఓటర్లంతా ఓటు హక్కును సాధించి వినియోగించుకున్నారు. మహిళలు, యువత అధిక సంఖ్యలో పోలింగ్లో పాల్గొని ఓటు వేశారు. ఇది ఇలా ఉండగా పలు పోలింగ్ కేంద్రాల్లో ఆరు గంటలలోపు వచ్చిన వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. సాయంత్రం 6 గంటల తర్వాత పోలింగ్ కేంద్రాల గేట్లను మూసివేసి లోన ఉన్నవారు ఓట్లు వేసేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. పోలింగ్ పూర్తవగానే ఈవీఎంలను, పోలింగ్ సామాగ్రిని స్ట్రాంగ్ రూములకు ఎస్కార్ట్‌తో తరలించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు ఉన్నత అధికారులు, ఎన్నికల అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టారు.



## నకిరేకల్‌లో ప్రశాంతంగా పోలింగ్



ఓటుహక్కును వినియోగించుకున్న పలువురు ప్రముఖులు

**నకిరేకల్, మే 13,ప్రభాతవార్త :** నకిరేకల్ నియోజకవర్గకేంద్రంలో పలువురు ప్రముఖులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. సోమవారం జరిగిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన నకిరేకల్‌లో పలువురు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్,మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్‌లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా ఎన్నికలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా డిఎస్‌పి సైదానాయక్ ఆధ్వర్యం లో సీఐలు రాజశేఖర్, మురారి మరియు వారి సిబ్బంది ఆధ్వర్యం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలను నిర్వహించారు. అదేవిధంగా పోలింగ్ సరళిని భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి పరిశీలించారు.







## ఓటుహక్కును వినియోగించుకున్న ప్రముఖులు

**చిట్యాల రూరల్, మే 13,ప్రభాతవార్త**



పార్లమెంట్ ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గం పరిధిలోని చిట్యాల మండలానికి చెందిన పలువురు ప్రముఖులు సోమవారం ఆయా గ్రామాల్లో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్లలో మాజీ మంత్రి గుత్తా మోహన్‌రెడ్డి,నల్లగొండ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి తమ కుటుంబసభ్యులతో కలిసి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. గుండ్రాంపల్లిలో డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.



# బీబీనగర్ మండలంలో ప్రశాతంగా ముగిసిన పోలింగ్







పెద్దఎత్తున ఓట్లు వేసిన జనం

**83.50 శాతం పోలింగ్ నమోదు**

*బీబీనగర్, మే 13 ప్రభాతవార్త*

భువనగిరి పార్లమెంట్ నియోజవకర్గ ఎన్నికల్లో భాగంగా బీబీనగర్ మండలంలో సోమవారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మండలంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఓ నర్సింహారెడ్డి, ఎస్ఐ రమేష్‌లు తెలిపారు. మండలంలో 46 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఓటర్లు తమ ఓటు హక్కును విని యోగించు కున్నారు. మండలంలో మొత్తం 42134 మంది ఓటర్లు ఉండగా 35183 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 17635 మంది, మహిళలు 17548 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా మొత్తం 83.50 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీటి సదుపాయం తదితర మౌళిక సదుపాయాలను కల్పించారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఈవిఎంలకు సీల్ వేసి భద్రతా దళాల మధ్య స్ట్రాంగ్ రూములకు తరలించారు. బ్రహ్మణపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహారెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గూడూరులో బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణ రెడ్డి, వెంకిర్యాలలో మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, బీబీనగర్‌లో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పివి. శ్యామ్‌సుందర్‌రావు, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రంగాపురంలో బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డా॥వికాస్ బాటియా తన ఓటు హక్కును వినియోగించు కున్నాడు. రాయరావుపేటలో ఎంపిపి యర్కల సుధాకరర్‌గౌడ్, నెమరుగొమ్ములలో సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, అన్నంపట్లలో రైతు సమన్వయ సమితి మాజీ కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డిలు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. కాగా పలు పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సందర్శించి ఎన్నికల సరళిని సమీక్షించారు. జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్శి క్యామ మల్లేశంతో పాటు బూడిద భిక్షమయ్యగౌడ్, చింతల వెంకటేశ్వర్‌రెడ్డిలు రహీంఖాన్‌గూడెంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.

## ఆంధ్రాలో ఓట్లు ముగియగానే హైద్రాబాద్‌కు తిరుగు ప్రయాణం

భారీగా వాహనాల రద్దీ..



**చౌటుప్పల్, మే 13 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సోమవారం నిర్వహించిన 2024 ఎంపీ, ఎమ్మెల్యే సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు హైద్రాబాద్‌లో నివాసం ఉంటున్న సీమాంధ్రులు గత మూడు రోజుల క్రితం ఉత్సాహం చూపుతూ భారీ సంఖ్యలో తరలి వెళ్తున్నారు. సోమవారం ఎన్నికలు ముగియగానే తిరగి హైద్రాబాద్‌కు భారీ ఎత్తున వాహనాలను తిరుగుముఖం పట్టాయి. దీంతో రాజదాని సమీపంలోని చౌటుప్పల్‌లో జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు జాతీయ రహదారిపై వాహనాలు సజావుగా వెళ్లేందుకు తంగడపల్లి చౌరస్తా వద్ద రోడ్డు క్రాసింగ్‌ను మూసివేసి పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రశాంత వాతావరణంలో పోలింగ్

*చండూరు,13మే,ప్రభాతవార్త:*



పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సోమవారం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగగా, ఉదయం చండూరు మున్సిపాలిటీలోని అన్ని బూత్‌లలో ఓటర్లు బారులు తీరారు. మద్యాహ్నం 2 గంటల వరకు ఎండ ఎక్కువగా ఉండటంతో బూత్‌లకు ఎక్కువగా రాలేకపోయారు. మండలంలోని అన్ని గ్రామాలలోని వికలాంగులు, వృధ్ధులు వాతావరణం చల్లబడటంతో ఓటు వినియోగించుకునేందుకు వీల్ చైర్లలో, సహాయకులతో బూత్‌లకు వెళ్లారు. సాయంత్రం మూడు గంటల వరకు చండూరు మండలంలో 65 శాతం ఓటింగ్ జరిగిదని అధికారులు తెలిపారు. చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న ఓటు హక్కును వినియోగించుకున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు సోమవారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ప్రశాతంగా ముగిసిన పోలింగ్

మండలంలో ఒక్క టెండర్ ఓట్లు నమోదు

*సంస్థాన్‌నారాయణపురం, మే 13 ప్రభాతవార్త*





సంస్థాన్‌నారాయణపురం మండంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సతీ సమేతంగా సొంత ఊరు అయిన లింగవారిగూడెంలో ఓటు హక్కును వినియోగించున్నారు. మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ నారాయణపురంలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండల వ్యాప_ంగా మొత్తం 39540 మంది ఓట్లకు గాను 33721 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 17175, మహిళలు 16546 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 85.28 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నారాయణపురంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం నెం.100 లో చిలువేరు శ్రావణి భర్త సురేష్ అనే మహిళా ఓటరు ఓటు వేయాలని సదరు పోలింగ్ కేంద్రానికి వెళ్లింది. అప్పటికే ఓటు వేసినట్లు గుర్తించిన సిబ్బంది ఈ విషయాన్ని ఆర్ఓకు తెలియపర్చారు. విచారణ చేసిన ఆర్ఓ టెండర్ ఓటు వేయించారు.

## చౌటుప్పల్‌లో ప్రశాతంగా ముగిసిన పోలింగ్

*చౌటుప్పల్, మే 13 ప్రభాతవార్త*





చౌటుప్పల్ మండలంలో సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండల వ్యాప_ంగా మొత్తం 64213 మంది ఓట్లకు గాను 55042 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 27703, మహిళలు 27339 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 85.72 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. ఓటు హక్కును వినియోగించుకునేందుకు 75 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగా పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సందర్శించి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. చౌటుప్పల్‌లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డిరాజు -సంధ్య దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి తూప్రాన్‌పేటలో, జెడ్పీటిసి చిలుకూరి ప్రభార్‌రెడ్డి దండు మల్కాపురం గ్రామాల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



సోమవారం జరిగిన నల్లగొండ పార్లమెంట్ ఎన్నిక కోదాడ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుండి మండలంలోని 16 గ్రామాలలోని పోలింగ్ బూత్‌ల వద్ద ప్రజలు బారులు తీరారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పోటీపడుతూ పార్లమెంట్ ఎన్నికలలో సైతం 75 శాతానికి పైగా నమోదు అయింది. ఇటీవల ప్రభుత్వం ప్రజలను యువ ఓటర్లను చైతన్య పరిచేందుకు పలు కార్యక్రమాలను నిర్వహించడంతో చైతన్యం పొందిన యువకులు గతం కంటే ఎక్కువశాతం తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో ఈ పోలింగ్ సాధ్యమైందని అధికారులు ప్రజలు పేర్కొంటున్నారు. మండల పరిధిలోని గుడిబండ, కాపుగల్లు, తొగరాయి, ఎర్రవరం, రెడ్లకుంట, చిమిరియాల తదితర గ్రామాలలో 75శాతం పైగా ఓటింగ్ నమోదయింది. మధ్యాహ్నం వరకు కొంత మందకోడిగా సాగినప్పటికీ మధ్యాహ్నం తర్వాత అధిక శాతం ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి గుడిబండలో తమ ఓటు హక్కును వినియోగించుకోగా కాపుగల్లు మాజీ సర్పంచ్ తొండ సతీష్ తమ గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామాలలో పోలింగ్ కేంద్రాల వద్ద గాని గ్రామంలో గాని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి పటిష్ట బందోబస్తును నిర్వహించారు.

## పోలింగ్ సెంటర్లను సందర్శించిన రాచకొండ సిపి తరుణ్ జోషి

*చౌటుప్పల్, మే 13 ప్రభాతవార్త*



ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీగా భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు రాచకొండ పోలీస్ కమిషనరేట్ సిపి తరుణ్ జోషి అన్నారు. సోమవారం పార్లమెంట్ సాదారణ ఎన్నికల్లో భాగంగా చౌటుప్పల్ మండలాల్లోని తూఫ్రాన్‌పేట, దండుమల్కాపురం, తంగడపల్లిలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి తనిఖీలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు, భద్రతా చర్యలను ఆయన సమీక్షించారు. బందోబస్తుపై పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సిఐ అశోక్‌రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

# మండలంలో ప్రశాంతంగా పోలింగ్





**నడిగూడెం, ప్రభాతవార్త :**

మండలంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7 గంటలకే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఎండ వేడిమి తీవ్రమవుతుండడంతో ఉదయాన్నే కేంద్రాలకు చేరుకుని ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో 29 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నడిగూడెంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి సౌకార్యలను కల్పించారు. ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. తహసిల్దార్ హేమమాలిని, ఎస్సై అజయ్‌కుమార్, సెక్టార్ అధికారులు, పోలీసు అధికారులు నిరంతరం పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు. పరిస్థితులను సమీక్షించారు. వృద్ధులు పోలింగ్ కేంద్రాలకు చేరుకోగానే వీలు చైర్ల సహాయంతో కేంద్రం లోపలికి వెళ్ళి ఓటు హక్కును వినియోగించు కున్నారు. పలువురు దివ్యాంగులు కూడా పోలింగ్‌లో పాల్గొన్నారు. కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలు చేశారు. 100 మీటర్ల పరిధి వరకు ఎవరు గుమి కూడకుండా చర్యలు తీసుకున్నారు. ఈవీఎంలు కూడా మండలంలో ఏ కేంద్రంలో కూడా మొరాయించలేదు. ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. సమస్యాత్మక కేంద్రాలైన సిరిపురం, వల్లాపురం, కాగితరామచంద్రాపురం, గ్రామాలలో అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేసి గట్టి బందోబస్తు నిర్వహించారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, కాగితరామచంద్రాపురంలో పోలింగ్ సరళిని పరిశీలించారు. పలు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని సమీక్షించారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కరివిరాల గ్రామంలో ఓటు హక్కును వినియోగించు కున్నారు. అదేవిధంగా ఎంపీపీ యాపాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసీ బాణాల కవితా నాగరాజు, మండలంలో తమ ఓటు హక్కును వినియోగించు^న్నారు. నడిగూడెంలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం అందరిని ఆకర్షించింది. మండలంలోని 15 గ్రామాలలో 24,289 మంది ఓటర్లు ఉన్నారు. 77 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.

## కూలిన గోడ .. తప్పిన ప్రమాదం

**అనంతగిరి,ప్రభాతవార్త :**



శనివారం కురిసిన భారీ వర్షం వలన అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో ఓ ఇంటి గోడ కూలింది. గోడ కూలిన సమయంలో చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గ్రామానికి చెందిన రెడ్డబోయిన తిరుపతమ్మ ఇంటి ప్రహారీ గోడ శనివారం రాత్రి కురిసిన వర్షానికి కూలిపోయింది. ఈదురుగాలుల ప్రభావం, దానికి తోడు భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో అనంతగిరి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**..78.60శాతం పోలింగ్ నమోదు**

**..కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన**

**...అడిషనల్ ఎస్పీ రాములు నాయక్**

**చింతపల్లి,13మే,ప్రభాతవార్త:**



చింతపల్లి మండలంలో తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.పెద్ద సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొలిసారి ఓటు హక్కు వచ్చిన యువతీ యువకులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపించారు.ఫలితంగా సాయంత్రం 6 గంటలకు ఓటింగ్ ముగిసేసరికి 78.60శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా తగు సౌకర్యాలతో 57 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం ఓటర్లు 43774 మంది ఉండగా, కేవలం 33591 మంది ఓటర్లు మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్త్ నిర్వహించారు. చింతపల్లి మండలంలోని సమస్యాత్మ పోలింగ్ కేంద్రాలను డిషనల్ ఎస్పీ రాములు నాయక్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పకడ్బంధీగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజలు స్వేచ్ఛగా ,నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

## మునగాల మండలంలో 77.79శాతం పోలింగ్ నమోదు

**మునగాల ప్రభాతవార్త:**



మునగాల మండలంలో 77.79 శాతం పోలంగ్ నమోదయినట్లు తహసిల్దార్ ఆంజనేయులు తెలిపారు. సోమవారం మండల వ్యాప్తంగా నిర్వహించిన పార్లమెంట్ ఎన్నిక ప్రశాంతంగా ముగిసినట్టు చెప్పారు. మునగాల మండలంలో 35876 ఓట్లకు 27909 పోలింగ్ అయినట్లు చెప్పారు. పోలింగ్ సెంటర్ వద్ద ఎవాంఛనీయ సంఘటనలో జరగకుండా 144 సెక్షన్ విధించినట్లు చెప్పారు. ఓటర్లు అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాటులు చేశామన్నారు. మండల పరిధిలోని మాధవపురంలో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.

## ప్రశాంతంగా పోలింగ్

**నాంపల్లి,13మే,ప్రభాతవార్త:**



మండలంలో పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి.మండలంలోని 47 బూత్‌లలో 89మంది పివోలు, ఎపివోల సిబ్బందితో ఎలక్షన్ సజావుగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా 35566 మంది ఓటర్లకు గాను 28973 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. అందులో 17505 మంది పురుషుల ఓటర్లకు 14508 మంది,,18060 మంది స్త్రీ ఓటర్లకుగాను 14465మంది మహిళలు ఓటును వినియోగించుకున్నారు.మండల వ్యాప్తంగా 81.46 శాతం నమోదు అయినట్లు తెలిపారు.ఈ ఎలక్షన్ నిర్వహణలో భాగంగా జిల్లా ఏఎస్పీ రాములు నాయక్ నాంపల్లి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన రెండు బూత్‌లను పరిశీలించారు.స్థానిక ఎస్ఐ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా 82మంది పోలీస్ సిబ్బందితో బందోబస్త్ ఏర్పాటు చేశారు.అనంతరం బిజెపి అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ మండల కేంద్రంలోని బూత్‌ను సందర్శించారు.



## మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**చిలుకూరు, మే 13 ప్రభాతవార్త :**



చిలుకూరు మండలంలో పార్లమేంట్ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 77,78 శాతం పోలింగ్ నమోదు అయింది. మండల వ్యాప్తంగా 38 పోలింగ్ బూత్‌లలో 32 వేల 428 ఓట్లు ఉండగావాటిలో 25 వేల 225 ఓట్లు పోలైనాయి.మండలంలోని చెన్నారిగూడెం పోలింగ్ స్టేషన్‌లో సాంకేతిక లోపం కారణంగా సుమారుగా పదిహేను నిమిషాల పాటు పోలింగ్ ఆగింది. ఆ తరువా యదావిదిగా పోలింగ్ జరిగింది. బెతవోలు గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఎంపిపి చెన్నారిగూడెం గ్రామంలో జెడ్పిటిసి ఆచార్యులగూడెం గ్రామాలలో వారు తమ ఓటు హక్కును వినాయోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుడి 12 గంటల వరకు పోలింగ్ వెగంగా నడిసింది. తరువాత పోలింగ్ మందకోడిగా జరిగింది. మండలంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఏలాంటి అవాంచనీయసంఘటనలు జరగకుండా ఎస్ఐ రాంబాబు బందోబస్తు ఏర్పాట్ చేశారు. పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ దృవకుమార్, ఎంపిడివో గిరిబాబు, అధికారులు పరిశీలించారు.

## జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగినా ఎన్నికలు

**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:**



నల్లగొండ పట్టణ కేంద్రంలో చెన్నకేశవ మెమోరియల్ స్కూల్ పోలింగ్ పరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ చందనా దీప్తి, నల్లగొండ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ఎలాంటి చిన్న అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరనంలో జిల్లా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ కేంద్రంలోని చెన్నకేశవ మెమోరియల్ స్కూల్‌లో ఎన్నికల నిర్వహణ పోలీస్ అధికారులతో కలిసి సందర్శించి, విధి నిర్వహణలో ఉన్న అక్కడి పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎన్నికల నిర్వహణ, పోలింగ్ తరువాత పోలింగ్ పరికరాలను కౌంటింగ్ కేంద్రాలకు తరలింపు గురించి పలు ఆదేశాలు జారీ చేవారు. అనంతరం నల్లగొండ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచే అని శెట్టి దూప్పలపల్లి గోదాంలో ఈవీఎంల రిసెప్షన్ కేంద్రాలను సందర్శించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన భద్రతా చర్యల పైన సంబంధిత అధికారులతో చర్చించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు తీసుకోవడం జరిగిందని తెలిపారు.



# సాగర్‌లో ప్రశాంతంగా పోలింగ్







- నియోజకవర్గంలో నమోదైన 74.4 శాతం పోలింగ్
- పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, మాజీ సీఎల్‌పీ నేత జానారెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, మే 13:** నాగార్జునసాగర్ నియోజకవర్గంలో స్వల్ప సంఘటనలు మినహా సోమవారం నిర్వహించిన లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లు తమ ఓటు హక్కును సాఫీగా వినియోగించుకున్నారు. లోక్‌సభ ఎన్నిజకలు ఉదయం 7గంటలకు ప్రారంభం కాగా 8గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరారు. సాయంత్రం 6 టంటల లోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న వారందరినీ ఓటు వేసేందుకు అధికారులు అనుమతించారు. ఉదయం కొంత మందకొడిగా సాగినా మధ్యాహ్నం పుంజుకుంది. నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 2,36,484 మంది ఓటర్లు ఉండగా అందులో 1,15,852 మంది పురుషులు, 1,20,611 మంది స్త్రీలు, 21 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. లోక్ సభ ఎన్నికల్లో సాగర్ నియోజకవర్గవ్యాప్తంగా 74.4 శాతం పోలింగ్ నమోదైయింది. సాగర్ నియోజకవర్గం పరిధిలోని హాలియా పట్టణంలో 161 పోలింగ్ బూత్‌లో ఈవీఎం మోరాయించడంతో కొద్ది సేపు పోలింగ్ అలస్యం అయింది. అతరువాత ఎన్నికల సిబ్బంది ఈవీఎంను మార్చి కొత్త ఈవీఎంను ఏర్పాటు చేయడం వల్ల పోలింగ్ యధావిధిగా కొనసాగింది. పెద్దవూర మండలంలోని రామన్నగూడెం 81 పోలింగ్ బూత్‌లో ఈవీఎం మోరాయించడం వల్ల 20నిమిషాల పాటు పోలింగ్ అలస్యం అయింది. నిడమనూరు మండలంలోని బంకాపురం గ్రామంలో 87వ పోలింగ్ బూత్‌లో ఈవీఎం పనిచేయకపోవడం వల్ల అరగంట అలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సరళిని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ హాలియా, నిడమనూరు, త్రిపురారం మండలాలకు వెళ్లి పోలింగ్ శాతాన్ని తమ అనుచరులను అడిగి తెలుసుకున్నారు. నాగార్జునసాగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, అయన సతిమిణి సుమతితో పాటు ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి ఓటు వేయగా, ఇబ్రహీంపేట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, తన తల్లి నోముల లక్ష్మి కలిసి ఓటు వేశారు.

# ఓటింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే వీరేశం



*చిట్యాల/కట్టంగూర్,మే 13, ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ సరళిని సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కట్టంగూర్ మండలకేంద్రంతోపాటు అయిటిపాముల, చిట్యాల పట్టణంలో పరిశీలించారు. పోలింగ్ బూతుల వద్ద ఉన్న పార్టీ నాయకులను కలిసి మాట్లాడారు. ఓటింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ కౌన్సిలర్లు పందిరి గీత రమేష్, జడల పూలమ్మ చిన్న మల్లయ్య యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పార్టీ నాయకులు ఎద్దులపురి కృష్ణ, పాటి మాధవరెడ్డి, జయారపు శివప్రసాద్, ఇమ్మడి వెంకన్న, సాగర్ల గోవర్ధన్, దామనూరి అశోక్ తదితరులు ఉన్నారు.

**కట్టంగూర్‌లో....** అదేవిధంగా కట్టంగూర్ మండలంలో జరిగిన పర్యటనలో మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, పిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ,మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజు, రెడ్డిపల్లి వీరస్వామి, యర్కల లక్ష్మీనారాయణ, ముక్కాముల శేఖర్, ఐతగోని నర్సింహ, చెరుకు సైదులు, గోశిక అంజన్‌కుమార్, గుండు పరమేష్, బుచ్చాల వెంకన్న, గుండు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదారంలో మోడల్ పోలింగ్ కేంద్రం

*మునగాల ప్రభాతవార్త:*



మండల పరిధిలోని మాధవరంలో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎలక బిందు ఆమె ఓటును మోడల్ పోలింగ్ కేంద్రాల్లో సద్వినియోగం చేసుకోవడం జరిగింది. అధికారులు కట్ చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం పలువురు చూపారులను ఆకట్టుకుంది. జాతీయ రహదారి వెంట ఉండడంతో ప్రయాణికులకు ఆశ్చర్యానికి గురిచేసింది. వచ్చిన ఓటర్లకు సైతం సదుపాయాలు ఏర్పాటు చేయడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఓటుహక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

*నార్కట్‌పల్లి, మే 13,ప్రభాతవార్త*

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో పోలింగ్ బూత్‌లో తమ ఓటు హక్కును నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బైరెడ్డి కర్ణకర్‌రెడ్డి, ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య, చిరుమర్తి తనయుడు చిరుమర్తి మనోజ్ తదితరులు ఉన్నారు.



## పోలింగ్ ప్రశాంతం

*మర్రిగూడ,13మే,ప్రభాతవార్త:*

మండలంలో సోమవారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. భువనగిరి పార్లమెంటరీ ఎన్నికలనఎ మండలంలో మొత్తం 34 పోలింగ్ బూతులు ఉండగా, 30,289 మంది ఓటర్లు ఉన్నారు.14967 మంది పురుషులు, 15322 మంది స్త్రీలు ఉన్నారు.ఇందులో 24664 ఓట్లు పోలయ్యాయి.12449 మంది పురుషులు,12215 మంది స్త్రీలు పాల్గొన్నారు. మండలంలో 81.43 శాతం నమోదు అయ్యింది. మర్రిగూడ తహసీల్దార్ బక్క శ్రీనివాస్ పర్యవేక్షణలో డిప్యూటి తహసీల్దార్ తారక రామన్,ఎంపిడివో జి.సి మున్నయ్య , ఎస్ఐ రంగారెడ్డిల సమక్షంలో మండలంలో మొత్తం 170మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు ,ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటింగ్‌లో మహిళలదే ఆధిక్యం

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*

సోమవారం నల్లగొండ పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గంలో పోలైన ఓట్లలో మహిళలు పరుషుల కంటే అధిక సంఖ్యలో ఉన్నాయి. ఇటీవల కాలంలో ప్రభుత్వము స్వచ్ఛంద సంఘాలు ఓటు విలువపై ఓటు వేయడంపై పలు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పార్లమెంట్ ఎన్నికలలో ఎన్నడూ లేని విధంగా పోలింగ్ శాతం పెరిగిందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ అవగాహన కార్యక్రమాలలో మహిళలు అధిక సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొన్నారు. కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం కోదాడ నియోజకవర్గంలో మొత్తం 2,41,587 ఓట్లకు గాను 1,84,251 ఓట్లు పోలైనట్లు తెలిపారు. వీటిలో పురుషుల ఓట్లు 90,528 కాగా మహిళలు 93,736 మంది అని ఆయన తెలిపారు. ట్రాన్స్ జెండర్లు ఏడుగురు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## పోలింగ్ బూత్‌లోకి మొబైల్ తీసుకుని వెళ్లిన వ్యక్తిపై కేసు నమోదు

*మునగాల ప్రభాతవార్త:*

మునగాల మండలంలోని నేలమర్రి గ్రామంలో పోలింగ్ బూత్‌లోకి మొబైల్ తీసుకెళ్లిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అంజిరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నేలమరి గ్రామానికి చెందిన పల్లేటి గోపి గ్రామంలో 51వ నెంబర్ పోలింగ్ బూత్‌లో ఓటు వేయడానికి వెళ్లేటప్పుడు పోలింగ్ బూత్‌లోకి మొబైల్‌ని తీసుకొని వెళ్లి వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశాడు. సంబంధిత పోలింగ్ కేంద్ర పిఓ కొత్తపల్లి బెంజిమెన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## తిరుగు ప్రయాణం పట్టిన ఆంధ్ర ఓటర్లు

*మునగాల ప్రభాతవార్త:*



ఆంధ్ర రాష్ట్రంలో సోమవారం నిర్వహించిన ఎమ్మెల్యే, ఎంపీ ఓటు హక్కు వినియోగించుకొని తిరుగు ప్రయాణం పెట్టడం జరిగింది. వివరాల్లోకెళ్తే హైదరాబాదులో ఉన్న ఆంధ్ర ఓటర్లు శని ఆదివారలు సెలవు కావడంతో ఆంధ్ర చేరుకున్నారు. సోమవారం ఓటు హక్కును వినియోగించుకొని ప్రయాణం చేస్తుండటంతో జాతీయ రహదారి ఒకసారి రద్దీగా మారింది. దీంతో ప్రయాణికులకు ఎలాంటి ఆటంకం వాటిల్లకుండా సిఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్‌లో వద్ద పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశారు. అనంతరం జాతీయ రహదారిపై పెట్రోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, ఏఎస్ఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిండి మండలంలో 71శాతం పోలింగ్

*డిండి, మే 13,ప్రభాతవార్త*

డిండి మండలవ్యాప్తంగా సోమవారం నిర్వహించిన పోలింగ్‌లో 71శాతం నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు వివరించారు. మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగింది. ఈసందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటుచేశారు. అదేవిధంగా మండలకకేంద్రంలో67.41శాతం నమోదు అయింది. పలువురు ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల్లో, మండలకేంద్రంలో తమ ఓటుహక్కును వినయోగించుకున్నారు.

## పోలింగ్ కేంద్రాల సందర్శన

నార్కట్‌పల్లి, మే 13,ప్రభాతవార్త



మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాన్ని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొరివి శంకర్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్, జిల్లా నాయకులు లింగాల వీరయ్య, నడింపల్లి శ్రవణ్ కుమార్, మేడపైన శ్రీనివాస్, యాదవ్ బూత్ అధ్యక్షులు జింకుల లింగస్వామి, బొలెదు రామలింగం, మండల నాయకులు సురిగి నాగరాజు, లింగాల రమేష్, పానుగుల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కును వినియోగించుకున్న జడ్పీ చైర్మన్

నార్కట్‌పల్లి, మే 13,ప్రభాతవార్త



మండలంలోని నక్కలపల్లిలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి ఓటు హక్కుని తన సతీమణి బండ పద్మ గారితో కలిసి వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో పోలింగ్ సరళిని సమీక్షించారు.

## ఓటులేకపోవడంతో నిరాశతో వెనుదిరిగిన మహిళ

డిండి, మే 13,ప్రభాతవార్త



డిండి మండలకేంద్రానికి చెందిన గిరమోని జగతమ్మ అనే మహిళ ఓటువేసేందుకు పోలింగ్ కేంద్రానికి రాగా పోలింగ్ అధికారులు ఓటు లేదని సమాధానం ఇవ్వడంతో ఆ మహిళ నిరాశతో వెనుదిరిగింది. వివరాల్లోకి వెళితే మండలకేంద్రానికి చెందిన గిరమోని జగతమ్మ అనే మహిళ 142వ పోలింగ్ బూత్‌లో ఓటువేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చింది. అయితే ఆమెకు గ్రామంలోని బూత్‌లెవల్ సిబ్బంది పోలింగ్ చిట్టీను అందజేశారు. అందులో ఓటు సీరియల్ నెంబర్, తదితరర వివరాలు ఉన్నాయి. కానీ ప్రిసైడింగ్ ఆఫీసర్ వద్ద ఉన్నటువంటి ఓటర్ లిస్టులో డిలీట్ అని ఉండడం చేత వాళ్ళు ఓటు వేసేందుకు నిరాకరించారు. దీంతో ఆమె నిరాశతో వెనుదిరిగింది.

## ఓటు హక్కును వినియోగించుకున్న నూనె వెంకటస్వామి

చిట్యాల,మే 13, ప్రభాతవార్త

భువనగిరి పార్లమెంటు స్థానానికి బిఎల్ఎఫ్ పార్టీ తరఫున పోటీలో ఉన్నటువంటి నూనె వెంకటస్వామి చిట్యాల మున్సిపాలిటీలోని 98వ పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటుహక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరు తమ విధిగా భావించాలన్నారు.



## చిట్యాల మండలంలో 79.23 శాతం పోలింగ్

చిట్యాల,మే 13, ప్రభాతవార్త

చిట్యాల మండలంలో 23,555 మంది పురుష ఓటర్లు 23,947 మహిళా ఓటర్లతో కలిపి మొత్తం 47,502 మంది ఓటర్లు ఉన్నారు. సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఉదయం 9 గంటల వరకు 5175 మంది ఓటర్లతో 10.89% నమోదు కాగా, 11 గంటల వరకు 13,741 ఓటర్లతో 28.93% ఓటింగ్ నమోదయింది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు 22,148 మంది ఓట్లతో 46.63 శాతం నమోదయింది. మూడు గంటల వరకు 29వేల 729 ఓట్లతో 62.58 శాతం పోలింగ్ నమోదయింది. సాయంత్రం ఐదు గంటలకు 35,187 ఓట్లతో 74.07% పోలింగ్ నమోదయింది. పోలింగ్ పూర్తి అయ్యే సరికి 79.23 శాతం పోలింగ్ జరిగింది.

## రవీంద్రకుమార్‌కు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

నార్కట్‌పల్లి, మే 13,ప్రభాతవార్త



నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ తండ్రి కానీలాల్‌నాయక్ మృతి బాధాకరమని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. దేవరకొండలోని వారి నివాసం వద్ద కనిలాల్ గారి పార్థిమ దేహంకి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## ప్రశాంతంగా ముగిసిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్

చింతలపాలెం మే 13 ప్రభాతవార్త



మండలంలో సార్వత్రిక ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉదయం 7గం.ల నుండి సాయంత్రం 6 గం.వరకుపోలింగ్ నిర్వహించారు. వృద్దులు, వికలాంగులు మండలపరిధిలో మొత్తం 36 పోలింగ్ కేం ద్రాల్లో బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో మొత్తం సాయంత్రం 6గం.వరకు 79.23 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో మొత్తం 26,530 మంది ఓటర్లు ఉండగా 21,021 మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకున్నారు. పురుషులు 10,383 మంది, మహిళలు 10,638 మంది ఓట్ల పోలింగ్ జరిగిందని అధికారులు తెలిపారు.

## శాలిగౌరారం మండలంలో ఎన్నికలు ప్రశాంతం

శాలిగౌరారం ప్రభాతవార్త:

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా భువనగిరి పార్లమెంట్ పరిధిలోని తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలంలో ఎన్నికలు సజావుగా జరిగాయి. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తన స్వగ్రామమైన శాలిగౌరారంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాట్లాడుతూ.. ఈవీఎంల వరుస సక్రమంగా లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానన్నారు. వాటిని సరిచేయాలని ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. మండలంలో దాదాపు 75 శాతం పోలు అయ్యాయి. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని ఎన్నికల అధికారులు తెలిపారు.

## ఓటుహక్కును వినియోగించుకున్న చెరుపల్లి

చిట్యాల,మే 13, ప్రభాతవార్త



సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు దంపతులు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ ఓటు అనేది సామాజిక హక్కుని దాని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

నాగారం, మే 13, ప్రభాతవార్త :



నాగారం మండల పరిధిలోనీ అన్ని గ్రామాలలో సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినాయి. ఎన్నికల అధికారులు పోలీసులు పటిష్టమైన బందోబస్తు మధ్య ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో మొత్తం 24246 ఓట్లకు గాను 17430 ఓట్లు పోలయినాయి. మహిళలు 8624 పురుషులు 8804 థర్డ్ జెండర్ 02 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలాల మొత్తం 71.89 శాతం ఓట్లు నమోదు అయినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. తహశీల్దార్ బ్రహ్మయ్య, ఎస్సై వెంకట్ రెడ్డి చాకచక్యంగా వ్యవహరించి పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిని ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తూ సమస్యాత్మక గ్రామాలలో కూడా ఎటువంటి గొడవలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకున్నారు.



## నకిరేకల్ నియోజకవర్గంలో 77.08శాతం పోలింగ్

నకిరేకల్, మే 13,ప్రభాతవార్త



భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నకిరేకల్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో సోమవారం జరిగిన ఎన్నిక ప్రశాతంతంగా ముగిసింది. నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో 2,53,785ఓట్లకు గాను 1,95,620ఓట్లు పోలయ్యాయి. మొత్తం 77.08శాతం ఓట్లు నమోదయ్యాయి. నకిరేకల్, కట్టంగూర్, నార్కట్‌పల్లి, చిట్యాల,రామన్నపేట మండలాల పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగింది. నకిరేకల్ మండలంలో50,349ఓట్లుకు గాను 37,466ఓట్లు పోలై 74.41శాతం నమోదు కాగా,కట్టంగూర్ మండలంలో 37,207ఓట్లుకు గాను 29,071ఓట్లు పోలై 78.13శాతం నమోదు కాగా,నార్కట్‌పల్లి మండలంలో43139ఓట్లుకు గాను 33,401ఓట్లు పోలై 77.43శాతం నమోదు కాగా,చిట్యాల మండల మండలంలో 47,502ఓట్లుకు గాను 37,636 ఓట్లు పోలై 79.23శాతం నమోదు కాగా,రామన్నపేట మండలంలో 44,800ఓట్లుకు గాను 35,014ఓట్లు పోలై 78.16శాతం నమోదు అయింది.

# మానకొండూర్‌లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

## 77శాతం పోలింగ్...ఓటుహక్కును వినియోగించుకున్న ప్రజలు,ప్రజాప్రతినిధులు

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానకొండూర్ నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలు 71శాతం పోలింగ్ అయినట్లు సోమవారం అధికారులు తెలిపారు. నియోజకవర్గంలోని గన్నేరువరం, శంకరపట్నం, మానకొండూర్ మండలాల్లో ఉదయం పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు మొరాయించడంతో అధికారులు వెంటనే స్పందించి ఈవీఎంలను మరమ్మత్తులు చేయడంతో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో 316పోలింగ్ బూత్‌లను అధికారులు ఏర్పాటుచేశారు. పోలింగ్ కేంద్రాలలో వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేక వాహనాలను అధికారులు ఏర్పాటుచేశారు. ఉదయం 9గంటలకు 10.06శాతం, మధ్యాహ్నం ఒంటిగంటక వరకు 49శాతం, 3గంటలవరకు 62శాతం, ఎన్నికల సమయం ముగిసే వరకు 77శాతం ఎన్నికలు పోలింగ్ అయినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీస్



అధికారులు భారీ బందోబస్తు చేశారు. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉదయాన్నే పోలింగ్ కేంద్రాల వద్దకు తరలివచ్చి క్యూలో నిలబడ్డారు. అనంతరం ఏర్పాటుచేసిన వాహనాలలో ఈవీఎం బాక్స్‌లను సాయంత్రం కరీంనగర్‌కు బందోబస్తు మధ్య తరలించారు. మండల అధికారులు పోలింగ్ కాంద్రాల వద్ద ఏర్పాట్లు అంతంత మాత్రంగానే ఏర్పాటు చేశారని ఓటర్లు ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## గంగాధరలో ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్

*గంగాధర,ప్రభాతవార్త.*

గంగాధర మండలంలోని గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 6గంటలకు ప్రారంభం అయిన పోలింగ్ సాయంత్రం ఆరుగంటలకు ముగిసింది. గంగాధర మండల కేంద్రంలోని భ్రుత్వ జూనియర్ కళాశాలలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం,గంగాధర జెడ్‌పిటిసి సభ్యురాలు పుల్కం అనురాధ నర్సయ్య దపంతులు మండలంలోని ర్యాలపల్లి గ్రామంలోని కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. గ్రామాలలో ఓటింగ్ సరళి కోట్ల పర్సింహులపల్లిలో 699 ఓట్లకు గాను 559 ఓట్లు పోలయ్యాయి,కాసారంలో మొత్తం ఓట్లు 532,మల్లాపూర్‌లో 1305 ఓట్లకు గాను 1005,కొండయాపల్లిలో 790ఓట్లకు గాను 590 వెంకటాయ పల్లిలో 827 ఓట్లు, కాచిరెడ్డిపల్లిలో 814 ఓట్లు పోలయ్యాయి, చర్లపల్లిలో





76శాతం బూర్గుపల్లిలో మొత్తం 2040 ఓట్లకు గాను 1590 ఓట్లు పోలయ్యాయి.నాగిరెడ్డిపూర్‌లో 1532 ఓట్లకు గాను 1092 ఓట్లు పోలై, 71శాతంగా నమోదు అయింది. తాడిజెర్రిలో 987ఓట్లకు 783 ఓట్లు మొత్తం గ్రామాల ఓటింగ్ సరళి దాదాపు 70 శాతం పైగా నమోదు అయినట్లు అంచనా. పోలింగ్ ప్రారంభం నుండి మహిళలు యువకులు ఉత్సాహంగా ఎన్నికల్లో పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే కవ్వంపలి,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి,జివిఆర్

*మానకొండూర్, ప్రభాతవార్త :*



పార్లమెంట్ ఎన్నికలలో సోమవారం మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆయన సతీమణి డాక్టర్ అనురాధ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే మానకొండూర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గడ్డం నాగరాజు, వేగురుపల్లిలో ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల ప్రజలు స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాల్లోకి తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్, బీజేపీ పార్టీ నేతలు తమ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపొందడం ఖాయమని ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## మొదటిసారి ఓటు వేసిన యువతులు

*తిమ్మాపూర్,ప్రభాత వార్త:*

లోక్‌సభ ఎన్నికల్లో తిమ్మాపూర్ మండలం సుభాష్‌నగర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని 158 వ నంబర్ పోలింగ్ బూత్‌లో మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్న యువతులు.చాలా ఆనందంగా ఉందని అన్నారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న టిఆర్ఎస్ నాయకులు

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*



బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో సోమవారం ఎంపి ఎలక్షన్ల సందర్భంగా మాజీ ఎంపి జోగినిపల్లి సంతోష్ కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం కొదురుపాక హైస్కూల్ లో ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్, జడ్‌పిటిసి కత్తెరపాక ఉమా కొండయ్య, వైస్ ఎంపిపి కొనుగటి నాగయ్య, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనుముల భాస్కర్, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నలగొండ అనిల్ కుమార్ గౌడ్, కిషన్ తదితరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న రసమయి

*తిమ్మాపూర్,ప్రభాత వార్త:*

లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్‌లో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.అలుగునూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలోని 137 వ నంబర్ పోలీంగ్ బూతులో ఓటు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని అన్నారు.



## సిబిఎస్ఇ ఫలితాల్లో నవోదయ ముందంజ

*చొప్పదండి ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి గ్రామములోని జవహర్ నవోదయ విద్యాలయంలో 2023-24 సంవత్సరంనకు గాను 10,12 తరగతి విద్యార్థులు సిబిఎస్ఇ ఫలితాల్లో సత్తా చాటి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత విజయ దుందింబి మోగించారు. 10వ తరగతిలో రిషిది మాదసి 483/500, వరక్షత్ మెరుగు 483/500 లతో మొదటి ర్యాంకు సాధించారు. దీరజ్ బొల్లు 482/50, రెవంత్ గౌడ్ 482/500 రెండవ ర్యాంకు సాధించగా ధానుస్ మచ్చ 478/ 500 మూడవ ర్యాంకులు సాధించారు. తెలుగులో 100 మార్కులకు గాను 100 మార్కులు 6గురు విద్యార్థులు సాధించారు. గణిత శాస్త్రములో 100 మార్కులకు గాను 100 మార్కులు7 గురు విద్యార్థులు, సాంఘిక శాస్త్రము 100 మార్కులకుగాను 100 మార్కులు 2 ఇద్దరు విద్యార్థులు, 12వ తరగతిలో సిద్దార్థ కర్రె 470/500 మొదటిర్యాంకు, గణేష్ 461/ 500 రెండవ ర్యాంకు, కేదారిశ్వర క్రిష్ణ 450/ 500 మూడవ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపాల్ పి. మంగతయారు తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిఆల్ విద్యాలయ సిబ్బంది అభినందించారు. విద్యాలయ ప్రగతి కొరకు పాటు పడిన విద్యాలయ సిబ్బందికి అభినందనలు అభివృద్ధికి సహకరించిన ఉన్నత అధికారులకు జిల్లా కలెక్టర్‌కు మీడియా సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన కాంగ్రెస్ అభ్యర్థి

*చొప్పదండి ప్రభాతవార్త:*



మండల పరిదిలోని కొలిమికుంట గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మోడల్ పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. ఈమేరకు పోలింగ్ సరళిని కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మెన్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ నెరుమాట్ల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల సురేష్, పంజాల బొందిగౌడ్, తాళ్లపల్లి తిరుపతి గౌడ్, ఎగొళ్లపు రాజు గౌడ్, చొక్కల్ల లక్ష్మణ్, ఆకుల తిరుపతి, బందరపు సత్యం, విశ్వస్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట మండలంలో ప్రశాంతంగా పోలింగ్

### ఓటు హక్కు వినియోగించుకున్న నాస్కాబ్ చైర్మన్

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంభీరావుపేట మండలంలో సోమవారం జరిగిన పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండల వ్యాప్తంగా 36340 మంది ఓటర్లు ఉండగా ఆయా గ్రామాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎక్కడ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ శ్రీనివాస్‌గౌడ్, స్థానిక ఎస్సై రామ్మోహన్‌తో పాటు పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు తనయుడు సాకేత్‌రావులతో కలిసి సొంత గ్రామమయిన గజసింగవరంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలలో ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు తీవ్ర నిరసన






- అక్కడక్కడ మొరాయించిన ఈవీఎంలు
- కేంద్ర బలగాల ఆధ్వర్యంలో ఈవీఎంలకు రక్షణ
- తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు తీవ్ర నిరసన
- వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూంలో పోలింగ్ సరళిని పరిశీలించిన రిటర్నింగ్ అధికారి
- ఊపిరి పీల్చుకున్న అధికార యంత్రాంగం

# ప్రశాంతంగా పోలింగ్



**భువనగిరి, ప్రభాతవార్త :** ఓటర్లు తీర్పు ఇచ్చేసారు ... ఈవీఎంలో అభ్యర్థుల భవితవ్యం నిక్షిప్తం అయింది. ఇక గెలిచేది ఎవరూ ... ఓడేదెవరో ... వచ్చే నెల 4న తేలిపోతుంది. ఇదిలా ఉండగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి స్థానానికి 39 మంది పోటీలో ఉన్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభం అయిన పోలింగ్ మధ్యాహ్నం వరకు కాస్త మందకోడిగా సాగిన సాయంత్రం వరకు ఊపందుకుంది. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఇబ్రహీంపట్నం, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి, భువనగిరి, ఆలేరు, జనగామ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవడానికి క్యూలైన్‌లలో నిలిచారు. వాస్తవంగా ఎండాకాలం తీవ్రతను దృష్టిలో పెట్టుకుని మరో గంట పోలింగ్ సమయాన్ని ఎన్నికల అధికారులు పొడిగించారు. కాగా ... జిల్లాలో రాచకొండ సీపీ తరుణ్‌జోషి సారథ్యంలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా ... కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, శాలిగౌరారం మండలం బాలిశెట్టిగూడెంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. సీపీయం అభ్యర్థి ఎం.డీ.జహంగీర్ రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం తన స్వగ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి వలిగొండ మండల కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకోగా, ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తన స్వగ్రామమం అయిన సైదాపురంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే స్వగ్రామం అయిన అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్ మండల కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. జడ్పీచైర్మన్ ఎలిమినేట్టి సందీప్‌రెడ్డి భువనగిరి మండలం వడపర్తిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇదిలా ఉండగా గుండాల మండలం తుర్కలాషాపురం, భువనగిరి మండలం నందనం, నాగిరెడ్డిపల్లి గ్రామాలతో మరికొన్ని గ్రామాల్లో కొంత సేపు ఈవీఎం మిషన్‌లు మొరాయించాయి. పరిస్థితిని చక్కదిద్దేందుకు హుటాహుటిన సంబంధిత టెక్నిషన్‌లు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని సమస్యను పరిష్కరించడంతో సజావుగా పోలింగ్ జరిగింది. రాచకొండ సీపీ తరుణ్‌జోషి, వలిగొండ, భువనగిరి ఇతర ప్రాంతాల్లో పర్యటించి ఎన్నికల పరిస్థితిని పోలింగ్ బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అదికారి హనుమంతు కే.జెండగే జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూమ్‌లో పోలింగ్ సరళిని పరిశీలించారు. ఇదిలా ఉండగా పోచంపల్లి మండలం కనుముప్పుల గ్రామరైతులు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తేనే ఓటింగ్‌లో పాల్గొంటామని, తడిసిన ధాన్యం బస్తాలతో భారీ ఎత్తున తరలివచ్చి పోలింగ్ కేంద్రం ముందు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పరిస్థితి కొంత గందరగోళానికి దారితీసే వాతావరణం చోటుచేసుకోవడంతో సమాచారం తెలుసుకున్న అధికారులు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మీకు అండగా ఉంటామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించి పోలింగ్‌కు సహకరించారు. ఇదిలా ఉండగా .. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా సంబంధిత అధికారులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో పోలింగ్ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. సాయంత్రం 6 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆలేరు నియోజకవర్గం పరిధిలోని బొమ్మలరామారం మండలంలో అత్యధికంగా పోలింగ్ నమోదు అయింది. నియోజకవర్గం పరిధిలోని 2,35,270 ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉండగా, 1,93,857 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 82.58 పోలింగ్ శాతం నమోదు అయ్యింది. ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి వంగపల్లి గ్రామంలో, బూడిద భిక్షమయ్యగౌడ్ ఆత్మకూరు(ఎం) మండలం పారుపల్లి గ్రామంలో కొడిదల నాగేష్, ఆలేరు మండలం రాఘవాపురంలో మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి, భువనగిరి మండలం వడపర్తి గ్రామంలో, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే తిరుమలగిరి మండల కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈవీఎం మిషన్‌లను కేంద్ర బలగాల ఆధ్వర్యంలో అధికారులు స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. మరో 20 రోజులు గడిస్తే పోటీలో ఉన్న అభ్యర్థులు భవితవ్యం తేలనుంది.


























# మిర్యాలగూడలో ప్రశాంతంగా ముగిసిన ఓటింగ్ 73.29శాతం పోలింగ్

మిర్యాలగూడ, మే 13 ప్రభాతవార్త



నల్లగొండ పార్లమెంట్ స్థానానికి సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గంలో జరిగిన ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. 7గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా ఉదయం నుండి ఓటర్లు బారులు తీరారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల సంఘం సాయంత్రం 6గంటల వరకు ఓటింగ్‌కు అవకాశం కల్పించింది. దీంతో ప్రజలు సాయంత్రం వరకు ఓటింగ్‌లోపాల్గొన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో మొత్తం 264 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సకాలంలో ఓటింగ్ ప్రారంభమైంది.మధ్యాహ్నం 1గంట వరకు 45.40శాతం మేరకు పోలింగ్ నమోదైంది. మూడుగంటల వరకు 54.71శాతం, 5గంటల వరకు 70.25శాతం ఓటింగ్ నమోదైంది. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 73.29శాతం నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. కాగా ఎన్నికల సరళీని పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు మనోజ్‌కుమార్ మాణ్లిక్‌రావు సూర్యవంశీ సహాయ ఎన్నికల అధికారి శ్రీనివాస్ రావు,తహశీల్దార్ హరిబాబుతో కలిసి.ప రిశీలిం చాం ్ప.పలు పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ తీరును తనిఖీ చేశారు. నల్లగొండ జిల్లా అదనపు ఎస్‌పి రమేష్, మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజుల అధ్వరంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా నియోజకవర్గ వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఓటు వినియోగించుకున్న ప్రముఖులు: మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) పట్టణంలోని హౌజింగ్‌బోర్డులోని చైతన్య పాఠశాలలో కుటుంబ సమేతంగా తన ఓటునమోదు చేశారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కుటుంబ సమేతంగా రెడ్డికాలనీలోని డౌహిల్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో



ఓటు వేశారు.ా మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, నాగలక్ష్మి దంపతులు షాబునగర్‌లోని పోలింగ్ కేంద్రంతో ఓటు నమోదు చేశారు.అదే విధంగా పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మిర్యాలగూడ మండలంలోని కొత్తగూడెం గ్రామంలో ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి దంపతులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వారి వెంట మాజీ సర్పంచులు మద్దెల శ్రీలతవిక్టర్, పిస్కె ప్రసాద్, మాజీ ఎంపిటిసి మంచ్యానాయక్,మేక అనంద్, నరి ్సంహ్మారెడ్డి, మైనంపాటి సురేం



దర్‌రెడ్డిలున్నారు. ఓటుహక్కు వినియోగి ంచుకున్న 20మంది ట్రాన్స్‌జెండర్లు : సంక్షేమశాఖాధికారిణి మమతమిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లిలో దివ్యాంగులు, వయోవధ్దుల కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లుసంక్షేమశాఖ నోడల్ అధికారిణి మమత సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ కేంద్రంలో పలువురు వికలాంగులు, వయోవృద్దులు తమ ఓటుహక్కు వినియోగించుకోవడంతో పాటు నియోజకవర్గ పరిధిలో మొత్తం 33మంది ట్రాన్స్‌జెండర్లు ఓటర్లుగా నమోదు కాగా 20మంది ట్రాన్స్‌జెండర్లు స్వేచ్చగా తమ ఓటు నమోదు చేసుకున్నట్లు అమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రేవతి, కవిత, అంగన్‌వాడీ టీచర్లుచిన్నమ్మ, నర్మద తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

త్రిపురారం,13మే,(ప్రభాతవార్త:



పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.కేంద్ర ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు ఉదయం 7 గంటలనుండి సాయంత్రం 6 గంటలవరకు మండలంలోని 50పోలింగ్ కేంద్రాలలో ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు.ఎన్నికల విధుల్లో పాల్గొన్న వివిద శాఖల అధికారుల సమన్వయ సహకారంతో ఎన్నికలు సజావుగా ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం లేకుండా జరిపేందుకు తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి.అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ద్వారా నిర్వహించిన ఎన్నికలను పారదర్శకంగా జరిగేందుకు 144 సెక్షన్ అమలు పరిచి త్రిపురారం, డొంకతండా, లచ్యతండా,నీలాయిగూడెంలలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక బలగాలతోపాటు పోలీసుల పటిష్టమైన నిఘా ఏర్పాట్ల మద్య ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ క్రమేపి పుంజుకుని మద్యాహ్నం వరకు సుమారు 80 శాతం పోలింగ్ జరిగినట్లు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల సందర్శన:

మండల కేంద్రంలోని 268 పోలింగ్ కేంద్రాన్ని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.మండలంలోని పెద్దదేవులపల్లిలో పలు పోలింగ్ కేంద్రాలను సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి సందర్శించారు.అదేవిదంగా 271, 272 పోలింగ్ కేంద్రాలను మాజి ఎమ్మెల్యే నోముల భగత్ సందర్శించారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో హరే రామ కృష్ణ హరే రామ నామార్చన

## ప్రసాద దాతలు సోమసాని లక్ష్మణ్ లావణ్య దంపతులు

రాజాపేట ప్రభాతవార్త:

గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతిపురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి భజన, శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహికంగాఅత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల శేఖర్ పద్మ, ఆడెపు శేఖర్, వినయ్, సాయికిరణ్, శ్రీ వెంకటేశ్వర స్వామివాఆలయ(మఠం) అర్చక స్వాములు రామేశ్వర్ దాస్ మహంత్, కటకం లక్ష్మణ్, కటకం ప్రణవి, చిన్నం చంద్రశేఖర్, చామకూర అరుణ, బిర్రు భాగ్యలక్ష్మి, బిర్రు శ్రీనివాసులు అమృత, శ్రీవాణి మణెమ్మ, బల్ల దామోదర్, రంగ నర్సింలు, రంగ పద్మ,



మెరుగు ఆనందం, భద్రయ్య, రాపాక భాగ్యలక్ష్మి, రేపాక వైష్ణవి, నారిశక్తి మహిళలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. రాజాపేటకు చెందిన దాత సోమసాని లక్ష్మణ్ లావణ్య దంపతులు అస్వి, సోమసాని రాజమల్లయ్య హంస కుటుంబ సభ్యులు ప్రసాద దాత ప్రసాదం అందజేశారు. అర్చకులు అష్టోత్తర పూజలు చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు.

# మృతుని కుటుంబానికి ప్రజా సేవా సమితి సాయం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన మంగలి సత్తెయ్య రాజాపేటలో చనిపోగా సోమవారం కుటుంబాన్ని ప్రజాసేవ సమితి చల్లూరు వారు పరామర్శించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 50 కేజీల బియ్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసేవా సమితి అధ్యక్షుడు మటూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. మంగలి సత్తయ్య చనిపోవటం బాధాకరం, వారి వృత్తిలో గ్రామానికి గత దశాబ్ద కాలం పాటు సేవ చేసిరని, గ్రామం తరపున నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సేవా సమితి సభ్యులు ఉపాధ్యక్షులు దిడ్డిగా రమేష్, గౌరవ అధ్యక్షులు కొన్ని నర్సిరెడ్డి, సేవా సమితి ఆర్గనైజర్, ట్రెజరర్, మాటూరి బాలరాజు గౌడ్, సేవాసమితి జనరల్ సెక్రెటరీ పోతరాజు శేఖర్, సేవా సమితి మెంబర్ ధర్మ తిరుపతి రెడ్డి, సేవా సమితి కోఆర్డినేటర్ గణపురం శ్రీకాంత్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కుటుంబ సమేతంగా ఓటు వేసిన ప్రజా పార్టీ, బహుజన్ ముక్తి పార్టీ ఎంపీ అభ్యర్థి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలో సోమవారం కుటుంబ సమేతంగా తన స్వగ్రామం రాజాపేటలో ఏర్పాటు చేసిన బూతులో ఓటు హక్కును సోమవారం వినియోగించుకున్న ప్రజా పార్టీ బలపరిచిన బహుజన్ ముక్తి పార్టీ ఎంపీ అభ్యర్థి పెంట రమేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భువనగిరి పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలు పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాలలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగుతుందని, పోలింగ్‌కు పోలీస్ ఉన్నతాధికారులు ప్రతిష్టమైన భద్రత ఏర్పాటు చేశారని, పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచినీటి సదుపాయాలు, ఓటర్లు ఎండలో నిలబడకుండా టెంటులు ఏర్పాటు చేయడంతో రాజాపేట మండల కేంద్రంలోని ఓటర్లు క్యూ పద్ధతిని అనుసరిసు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగేందుకు సహకరిస్తున్న పోలింగ్ సిబ్బందికి, పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ప్రశాంతంగా పోలింగ్

ఆత్మకూర్(ఎస్),13మే,ప్రభాతవార్త:

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చివరి ఘట్టం సోమవారం పోలింగ్ ఆత్మకూర్ ఎస్ మండలంలో ప్రశాంతంగా జరిగింది.మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. మండలంలోని నాలుగు రోడ్లలో సెక్టర్ ఆఫీసర్‌లను నియమించి ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఆత్మకూర్ మండలంలో ఓటర్లకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేశారు.మండలంలో మొత్తం 51 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అందులో పోలింగ్ ఆఫీసర్లు 51మంది,ఏపివోలు 51,ఓపివోలు 102, బిఎల్వోలు 51మంది విధులు నిర్వర్తించారు.మండలంలో 6,14,15,16 నాలుగు సెక్టార్లలో పర్యవేక్షణ చేశారు. 6వ సెక్టార్‌కు ఇరిగేషన్ డిఈ నగేష్,14కు వ్యవసాయ అధికారి దివ్య, 15కు జెడ్పీహెచ్ ఎస్ గట్టికల్ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, 16వ సెక్టార్‌కు ఇరిగేషన్ ఏఈ రామారావులు సెక్టార్ అధికారులుగా విధులు నిర్వహించారు.గత నెల రోజులుగా వాతావరణంలోఎండ వేడిమి ఉన్నప్పటికీ సోమవారం పోలింగ్ రోజు వాతావరణం చల్లబడింది.దాంతో ఓటర్లు హుషారుగా ఓటును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి మధ్యాహ్నం 3 గంటల వరకు దాదాపుగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 3 గంటల వరకు 60శాతం పైగా ఓటింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.మధ్యాహ్నం తరువాత మందకొడిగా పోలింగ్ సాగింది. సాయంత్రం 5గంటల వరకు మండలంలో దాదాపుగా 70శాతం ఓటింగ్ నమోదు అయ్యింది.

నేతల సందర్శన:

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం మండలంలో ఓటింగ్ సరళిని పరిశీలించేందుకు బిజెపి నల్లగొండ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి నిమ్మికల్, గట్టిగల్లు గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ,అనంతరం నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు.ఏఐసిసి నాయకులు అద్దంకి దయాకర్ తన స్వగ్రామం నెమ్మికల్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.పిసిసి నాయకులు సర్వోత్తమ్‌రెడ్డి మండల కేంద్రంలోని నసీంపేట గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

# పార్లమెంట్ ఎన్నికల సరళిని పరిశీలించిన సర్వోత్తమ్ రెడ్డి

## ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మార్కెట్ ఛైర్మన్ భుజంగరావు

పెన్‌పహాడ్,13మే,ప్రభాతవార్త:



మండలంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సరళిని ఏఐసిసి కమిటి సభ్యులు రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ,శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని అధికారులను కోరారు. ఎన్నికల సందర్భంగా మాజీ మార్కెట్ ఛైర్మన్ తూముల భుజంగరావు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొండేటి పవన్, మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి వెంకన్న, అనిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఇటికాల శ్రీనివాసు,సైదులు,నారాయణ ప్రవీణ్‌రెడ్డి,ఆర్తి కేశవులు, గజ్జెల సైదిరెడ్డి, సుధీర్‌రెడ్డి, స్వర్ణ,దొంగరి గోపికృష్ణ,ఎడ్ల వెంకట్‌రెడ్డి, రాయిరాల శోభారాణి,మండలి జ్యోతి పిచ్చయ్య, రామినెని నవీన్,నారాయణ శ్రవణ్ రెడ్డి, దొంగరీ సైదులు, నాగరాజు, వెంకట్‌రెడ్డి, మేకల మధుసూదన్, కనకయ్య, సతీష్, సందీప్,తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్ర్రంలో వీడియోలుపోలీసుల అదుపులో యువకులు

మిర్యాలగూడ, మే 13 ప్రభాతవార్త

పోలింగ్ కేంద్రంలో ఓటేసేందుకు వెళ్లిన ఇద్దరు యువకులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ కేంద్రంలోకితమ వెంట సెల్‌ఫోన్లను తీసుకెళ్లడంతో పాటు తాము ఓటువేసే దృశ్యాలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. అంతే కాకుండా వాటిని వాట్సాప్ స్టేటస్‌గా పెట్టుకొని వైరల్ చేయడం సోమవారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో వెలుగు చూసింది. విషయాన్ని తెలుసుకున్న రూరల్ పోలీసులు గ్రామానికి చెందిన యువకులను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

## మొరాయించిన ఈవిఎం వేరే మిషన్‌ను ఏర్పాటు చేసిన అధికారులు

### అరగంట ఆలస్యమైన పోలింగ్

పెన్‌పహాడ్,13మే,ప్రభాతవార్త:

మండల పరిధిలోని జల్మాలకుంట తండా గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 163వ పోలింగ్ కేంద్రంలో సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈవిఎం మిషన్ మొరాయించడంతో అరగంట పోలింగ్ ఆలస్యం జరిగింది.ఈ పోలింగ్ కేంద్రం కింద న్యూ బంజారా హిల్స్,సీతమ్మ తండా,ఎ ల్లప్పకుంట తండా,జలమాలకుంట తండా గ్రామాలకు చెందిన వెయ్యి12 మంది ఓటర్లు ఉన్నారు.టెక్నికల్ ప్రాబ్లంతో ఈవిఎం మొరాయించిందని అధికారులు గమనించి అరగంట తరువాత మరో ఈవిఎం మిషన్ ఏర్పాటు చేయడంతో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి మే 13 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలుచెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటును వినియోగించుకున్న ప్రముఖులు

కొండమల్లేపల్లి, మే 13 ప్రభాతవార్త:

పార్లమెంటు ఎన్నికల పోలింగ్ సోమవారం జరిగింది. ప్రముఖులు మండల ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డిలు, కా ంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, జడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, రైబస మాజీ అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, గాజీ నగర్ ఎంపీటీసీ నేనావత్ లక్కిదాస్ నాయక్, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్ తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, నల్లగొండ బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిలు సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. మండల వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రామ్మూర్తి నిబంధనల ప్రకారం 144 సెక్షన్ అమలు చేసి కేంద్ర పోలీసు బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



# సూర్యాపేట వార్త

మెతే, పెన్‌పహాడ్, సూర్యపేట,ఆత్మకూర్,

## ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికలు

నూతనకల్,13మే,ప్రభాతవార్త:



మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పగడ్బంధీగా ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం పోలింగ్ కేంద్రాలను సందర్శించి మాట ్లాడారు.మండలంలో మొత్తంగా ఎన్నికలలో ఓటు వేసే ఓటర్లు పురుషులు 14280 ఉండగా, స్త్రీలు 14302 ఉన్నట్లు, మొత్తం 28582 మంది ఓటర్లు ఎన్నికల్లో ఓటు వేయడానికి 35 పోలింగ్ కేంద్రాలను నాలుగు సెక్టార్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారుర.పోలింగ్ కేంద్రాలలో నిఘా నేత్రాలను ఏర్పాటు చేసినట్లు , సమస్యాత్మక ప్రదేశాలలో,గ్రామాలలో పోలింగ్ కేంద్రాలలోనే కాకుండా బయటి ప్రాంతంలో కూడా నిఘా నేత్రాలను ఏర్పాటు చేసి ఎన్నికలను పకడ్బంధీగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.కాగా ఆదివారం సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది చేరుకుని అన్ని ఏర్పాట్లన సంసిద్ధం చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో సునీత, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

### మండలంలో 79.86 శాతం నమోదు

పెన్‌పహాడ్,13మే,ప్రభాతవార్త:



మండలంలో 29 గ్రామాలలో 134నుండి 173 వరకు ఏర్పాటు చేసిన 40 పోలింగ్ కేంద్రాలలో సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికలు అన్ని గ్రామాలలో ప్రశాంతంగా ముగిశాయి.ఓటు హక్కును వినియోగించుకోవాడానికి ఓటర్లు ఉదయం మందకొడిగా ఉండగా, మధ్యాహ్నం నుండి బారులు తీరారు. మండల వ్యాప్తంగా మొత్తం ఓటర్లు 33473 మందికి గాను 26733మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఇందులో పురుషులు 16351 ఓటర్లు ఉండగా, 13348 మంది స్త్రీలు 17వేల 122 మంది ఓటర్లకుగాను 13385 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని, దీంతో మండలంలో 79.86 శాతం పోలింగ్ నమోదు అయినట్లు తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల సరళిని వివిద గ్రామాలలో పరిశీలించినట్లు ఆయన తెలిపారు అదేవిదంగా ఎంపిడివో జె.వెంకటేశ్వర్‌రావు కూడా వివిద గ్రామాలలో ఎన్నికల సర్వేని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో 24మంది రూట్ అధికారులు, నలుగురు సెక్టోరియల్ అధికారులు, ప్రతి పోలింగ్ కేంద్రంలో పివో, ఎపివో, అన్ని గ్రామాల కార్యదర్శులు, అంగన్వాడీ ,పంచాయతీ ,ఆరోగ్య, విద్యుత్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నార్లు.

# పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించిన రాచకొండ సీపీ తరుణ్ జోషీ

**వలిగొండ (ప్రభాతవార్త):**
మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంతోపాటు మండలంలోని టేకులసోమారం పోలింగ్ కేంద్రాన్ని రాచకొండ సీపీ తరుణ్ జోషీ సందర్శించి శాంతి భద్రతల పట్ల పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగుతున్నాయని, ఎటువంటి అవాంఛనీయమైన ఘటనలు ఎక్కడ చోటు చేసుకోలేదని, ఎన్నికలు ముగిసే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, వృద్ధులు, దివ్యాంగ ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా ఎన్నికల సిబ్బందితో పాటు పోలీసులు కూడా సహకరించాలని సూచించారు. అధికారులకు శాంతిభద్రతలపై సూచనలు చేశారు. మండలంలోని గోకారం గ్రామంలో ఏర్పాటు చేసిన మమిళా పోలింగ్



బూతులో ఓటువినియోగించుకోవడానికి క్యూలో నిలబడిన మహిళలు భారీగా తరలివచ్చారు.

## ఆర్టీసీ బస్సుకు త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

**ఆలేరు (ప్రభాతవార్త):**
ఆలేరు పట్టణంలోని భారత్ పెట్రోల్ బంక్ ముందు ఆర్టీసీ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. జనగాం డిపోకు చెందిన ఎక్స్ ప్రెస్ బస్సు జనగాం నుండి హైదరాబాద్ వెలుతున్న క్రమంలో ఆలేరు భారతన పెట్రోల్ బంక్ ముందు ఒక్కసారిగా ద్విచక్ర వాహనం అడ్డు రావడంతో ద్విచక్ర వాహనం తప్పించబోయి పెట్రోల్ బంకులోకి దూసుకెళ్లింది. ఈ సమయంలో బస్సులో ప్రయాణిస్తున్న 60 మంది ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు.. డ్రైవర్ చాక చక్యంగా బస్సు నడపడంతో ప్రమాదం తప్పింది. లేకుంటే బస్సు పెట్రోల్ బంక్‌కు తగిలి తీవ్ర ప్రమాదం జరిగి ఉండేది.



# రాజాపేట మండలంలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

**రాజాపేట (ప్రభాతవార్త):**
రాజాపేట మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో సోమవారం పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండల ఎన్నికల అధికారి దామోదర్ పర్యవేక్షణలో రూట్ ఆఫీసర్లు మాధవి, సాయి చైతన్య, కరుణాకర్ రెడ్డి, పూర్ణచందర్‌రావు, మధుల పర్యవేక్షణలో పోలీసుల బందోబస్తు మధ్య ఎన్నికలు జరిగాయి. ఉదయం 7 గంటల నుండి ఓటర్లు తమ ఓటు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్దకు తరలిరాగా మధ్యాహ్నం ఎండ వేడిమి కారణంగా మందకోడిగా పోలింగ్ సాగింది. మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు సొంత గ్రామమైనపారుపల్లిలో ఓటు వేయగా, ఎంపీ అభ్యర్థి పెంట రమేష్ రాజాపేటలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రాజాపేట మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఎమ్మెల్యే ఎన్నికల హడావుడి పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కనిపించలేదు. రాజాపేట పట్టణంలోని 100వ బూత్‌లో 1115 ఓట్లు ఉండగా బూత్‌లోని ఓటర్లు ఓటు వేసేందుకు బారులు తీరారు. దీంతో ఉదయం ఏడు గంటల నుండి రాత్రి వరకు ఆ బూత్‌లో ఓటర్లు సమయం వెచ్చించాల్సి వచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎం మరణించడంతో లెక్కింపు కూడా కష్టమైంది. 100వ బూతులో ఓటర్ల సంఖ్యను తగ్గించాలని అందులోని ఓటర్లు కోరారు. ఆ బూతులో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది కూడా ఒకింత ఇబ్బంది పడ్డారు. బాలింతలు నూతనంగా ఓటు హక్కు వచ్చినవారు వృద్ధులు, యువకులు, రైతులు, మహిళలు, విద్యావంతులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అంగన్వాడీ టీచర్లతో పోలింగ్ స్లిప్పుల పంపిణీ ఏర్పాటుతో పాటు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్ ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేసి పోలీసులు అమలు చేశారు.

## రాయగిరి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన సిపి తరుణ్ జోషి

**భువనగిరి రూరల్(ప్రభాతవార్త):**
రాచకొండ పోలీస్ కమిషనర్ రేట్ పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని సీపీ తరుణ్ జోషీ పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రం రాయిగిరి పోలింగ్ బూత్‌ను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. సమస్య ఆత్మకమైన పోలింగ్ కేంద్రాల్లో కూడా ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఎల్బీనగర్, భువనగిరి, మహేశ్వరం పరిధిలలో సమస్యఆత్మకమైన కేంద్రాల్లో కూడా పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి అన్నారు. ప్రారంభ సమయంలో మాత్రం ఈవీఎంలు టెక్నికల్ సమస్యలు తప్ప అల్లర్లు జరగలేదన్నారు. అతి సమస్యత్మకమైన కేంద్రాల్లో సెంట్రల్ బలగాలు విధులు



కొనసాగుతున్నాయన్నారు. అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలు ముగిసే వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఆయన వెంట భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర ఐపీఎస్, సీఐ, ఎస్సైలు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**తుర్కపల్లి (ప్రభాతవార్త):**
ఆలేరు నియోజకవర్గంలో సుమారుగా 80 శాతం తుర్కపల్లి మండలంలో 83.43శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. తుర్కపల్లి మండల కేంద్రంతోపాటు 31 గ్రామపంచాయతీలు భువనగిరి ఎంపీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో తుర్కపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చీఫ్ పీఆర్ఓ శ్రీనివాస్, మాదాపూర్ గ్రామంలో నల్లగొండ, వరంగల్, ఖమ్మం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, ధర్మారం గ్రామంలో జడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, మల్కాపూర్ గ్రామంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం ఆలేరు ఎమ్మెల్యే



ప్రభుత్వ బీర్ల ఐలయ్య తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలింగ్ బూత్‌ను సందర్శించారు. ఓటర్ల సరళిని పరిశీలించారు.

## యాదాద్రి భువనగిరి వార్త

## ఓటు హక్కును వినియోగించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల

**యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):**



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో కుటుంబ సమేతంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ఓటు హక్కును వినియోగించుకున్నానని, ప్రతి ఒక్కరు విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.. ప్రజా పాలనలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారని, ప్రజలందరూ ఉదయం నుండి పోలింగ్ స్టేషన్స్ వద్ద ఓట్లు వేస్తున్నారని తెలిపారు.. అదేవిధంగా యాదగిరిగుట్ట పట్టణంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ప్రభుత్వ విప్, డిసీసీబీ చైర్మన్

**యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):**



పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం ఆలేరు నియోజకవర్గంలోని సొంత గ్రామం వంగపల్లిలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ చైర్మన్ దంపతులు

**ఆలేరు (ప్రభాతవార్త) :**
ఆలేరు మున్సిపల్ పరిధిలో 6వ వార్డు బహదూర్ పేట 208 బూత్‌లో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య దంపతులకు తన ఓటు హక్కును, గ్రామ యువకులు వినియోగించుకున్నారు. వారి వెంట వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుండే సంపత్, కళ్ళ వెంకటేష్, వస్పరి మల్లేశం, బాలనర్సయ్య, పల్లె మహేష్, కళ్ళ సంపత్, వెంకటేష్, శ్రీశైలం, ధీరజ్, సుధాకర్, బాలస్వామి, రాయపురం శేఖర్, సంగి నాగరాజు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నేరేడుచర్లలో పోలింగ్ ప్రశాంతం

## - కల్లూరులో మొరాయించిన ఈవిఎం
## - గ్రామాలలో పోలింగ్ ప్రారంభం నుంచి బారులు తీరిన ఓటర్లు

నేరేడుచర్లటౌన్ మే 13 ప్రభాతవార్త



పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం నేరేడుచర్ల పట్టణం, మండలంలో నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలోని కల్లూరు గ్రామంలో ఈవీఎం మొరాయించడం వల్ల 7 గంటలకు ప్రారంభం కావలసిన పోలింగ్ 8.30గం.లకు ప్రారంభమైంది. అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని ఫత్తేపురం గ్రామంలో పోలింగ్ కేంద్రంలో ఈవీఎం వద్ద చీకటిగా ఉండటంతో ఓటర్లు ఓటు వేయడానికి ఇబ్బందులకుగురికాగా అధికారుల దృష్టికి తేవడంతో విద్యుత్ దీపాన్ని ఏర్పాటు చేశారు. పట్టణం, మండలంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఆయా



రాజకీయ పార్టీల నాయకులు తమ అభ్యర్థులకు ఓటు వేయాలని ప్రచారంచేయగా కోలాహలంగా కనిపించింది. మండలంలోని 17 గ్రామ పంచాయితీలలో మొత్తం 35,818 మంది ఓటర్లు ఉండగా వారు ఓటు హక్కును వినియోగించుకో వడానికి 43 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి 170 మంది సిబ్బందిని ఎన్నికల సిబ్బందితోపాటు శాంతి భద్రతల పర్యవేక్షణ కోసం మొత్తం 75 మంది పోలీస్‌సిబ్బంది, ఇద్దరు ఎస్ఐలతోపాటు 8 మంది హెడ్ కానిస్టేబుల్స్, 13 మంద పోలీస్ కానిస్టేబుల్స్, 11 మంది పారామిలటరీ సిబ్బంది, హోంగార్డులు 41 మంది, ప్రతి పోలింగ్ బూత్‌లో పివో ఒకరు, ఏపివో ఒకరు, ఓపివో ఇద్దరు, వీరితోపాటు పోలీస్ సిబ్బంది అదనంగా విధులు నిర్వహించారు. మండలంలోని మేడారం, పెంచికల్‌దిన్న, కల్లూరు గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్‌కంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. తహసిల్దార్ సైదులు పోలింగ్ కేంద్రాలలో కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. నేరేడుచర్ల ఎస్ఐ రవీంద్రనాయక్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు శాంతిభద్రతలు పర్యవేక్షించారు.




# మేళ్లచెరువులో ప్రశాంతంగా పోలింగ్

## వృద్దులకు, వికలాంగులకు సహకరించిన సిబ్బంది, అధికారులు

మేళ్లచెరువు మే 13 ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామాల్లో గల 42 పోలింగ్ కేంద్రాలలో సోమవారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. వృద్దులకు, వికలాంగులకు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పోలింగ్ సిబ్బంది, అధికారులు ప్రతి ఒక్కరు మనసూర్తిగా సహకరించారు. పోలింగ్ కేంద్రాలలో మంచినీటి సౌకర్యంతోపాటు అన్ని సదుపాయాలతో ఓటర్లకు సదుపాయాలు కల్పించారు. మొత్తం మీద అన్ని గ్రామాలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అన్ని పార్టీలనాయకులు, కార్యకర్తలు ఎన్నికల నిబంధనల మేరకు నడుచుకొని ప్రశాంతంగా జరిగేందుకు సహకరించారు.

# హుజూర్‌నగర్‌లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

## నియోజకవర్గంలోని 7 మండలాల్లో ప్రశాంతంగా జరిగిన పోలింగ్

హుజూర్‌నగర్‌టౌన్ మే 13 ప్రభాతవార్త




హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపి ఎన్నికల లో భాగంగా 308 పోలింగ్ బూతలలో నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల పోలింగ్ నియోజకవర్గంలోని మండలాలవారీగా చూస్తే పాలకీడు మండలంలో 27 పోలింగ్ కేంద్రాలలో 79.55 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే నేరేడుచర్ల మండలంలో 17 గ్రామపంచాయితీలతోపాటు పట్టణ మున్సిపాల్టీవారీగా ఏర్పాటు చేసిన 43 పోలింగ్ కేంద్రాలలో



35,818 ఓటంకు గాను 25,162 ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. 70.25 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే గరిడేపల్లి మండలంలో 32 గ్రామ పంచాయితీలలో ఏర్పాటు చేసిన 57 పోలింగ్ కేంద్రాలలో 77.83 శాతం పోలింగ్ నమోదైంది. మఠంపల్లి మండలంలో 80.17 శాతం పోలింగ్ నమోదైంది. మేళ్లచెరువులో 42 పోలింగ్ కేంద్రాలకు గాను మొత్తం ఓటర్లు 33,878 మందికి గాను 25,228 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోగా 74.47 శాతం పోలింగ్ నమోదైంది. చింతలపాలెంలో 36 పోలింగ్ కేంద్రాలలో 26,530 మంది ఓటర్లు ఉండగా 21,021 మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ 79.23 శాతం నమోదైంది. హుజూర్‌నగర్ మండలం, పట్టణంతో కలుపుకొని 58 పోలింగ్ కేంద్రాలు ఉండగా 76.30 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. అధికారులు ఎన్నికల సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి, ఓటర్లకు అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేశారు. హుజూర్‌నగర్ పట్టణం, మండలంలోని పోలింగ్ వివరాలు రాత్రి 9 గంటలు దాటినా అధికారులు పూర్తిస్థాయి సమాచారం అందించలేకపోయారు.

# వినూత్నంగా ఓటు వేసిన రేబల్లె గ్రామ మాజీ సర్పంచ్

చింతలపాలెం మే 13 ప్రభాతవార్త



పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా సోమవారం మండల పరిధిలోని రేబల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఇను పకుతికల నరసింహమూర్తిశర్మ గుర్రంపై స్వారీ చేస్తూ పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకున్నాడు. దీంతో గ్రామంలోని ప్రజలు ఆసక్తిగా వీక్షించారు. ఈ ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ విషయమై అతనిని అడుగగా తనకు గుర్రపు స్వారీ ఇష్టమని అందుకే ఇలా వినూత్నంగా గుర్రపు స్వారీ చేస్తూ పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు.

# మఠంపల్లి మండలవ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్

మఠంపల్లి మే 13 ప్రభాతవార్త



మండలవ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గం.లకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గం.ల వరకు పోలింగ్ మండలవ్యాప్తంగా 80.17శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి, తహసిల్దార్ మంగ రాథోడ్ తెలిపారు. ఉదయం పోలింగ్ కొంత మందకొడిగా ప్రారంభమైనా సాయంత్రానికి ప్రజలు ఓటు వేసేందుకు భారీగానే తరలి వచ్చారు. మండలంలోని గుండపల్లి గ్రామంలో బిజెపి పార్టీ ఎంపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి తన తల్లి సత్యవతితో కలిసి ఓటు వేశారు. మఠంపల్లి మండలకేంద్రంలో మహిళలు భారీగా పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో ఎక్కువ మంది ఓటర్లకు పోల్ స్లిప్‌లు ఇవ్వకపోవడంతో పోలింగ్ కేంద్రాల వద్ద పోల్ స్లిప్‌ల కోసం గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎన్నికల అధికారులకు పోల్ స్లిప్పులు గ్రామంలో సజావుగా ఇవ్వలేదని పలువురు ఫిర్యాదు చేశారు.

# శ్రీస్వయంభు శివలింగమునకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు

మేళ్లచెరువు మే 13 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, సహస్రనామ అర్చనలు పంచామృత అభిషేకములు, అన్నప్రసాద వితరణ, హారతులు, గుడిసేవలు విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారిగుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మండలంలో 70.25 శాతం పోలింగ్

నేరేడుచర్లటౌన్ మే 13 ప్రభాతవార్త



పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా నేరేడుచర్ల మండలం, పట్టణంలో సోమవారం జరిగిన ఎన్నికలో 70.25 శాతం పోలింగ్ జరిగినట్లు తహసిల్దార్ సురగి సైదులుతెలిపారు. మండలంలో 17 గ్రామ పంచాయితీలు, మున్సిపాల్టీలలో 43 పోలింగ్ కేంద్రాలలో 35,818 ఓటర్లకు గాను 25,162 ఓట్లు పోలింగ్ జరగ్గా 12,211 మంది పురుషులు, 12,591 మంది మహిళలు ఓట్లు వేసినట్లు తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

*వలిగొండ ప్రభాతవార్త:*



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన కూతురు కీర్తి రెడ్డి, కుటుంబ సభ్యులతో పాటు తమ తమ ఓటు హక్కును మండల కేంద్రంలో ఎంఆర్సి భవనంలోని 254 బూతులో వినియోగించుకున్నారు. అదేవిదంగా మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవ రెడ్డి తమ ఓటు హక్కును మండలంలోని వర్కట్పల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజల ఓటు ఒక వజ్రాయుధం అని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని సూచించారు.

## మృతుని కుటుంబానికి అన్నదానం చేసిన పుల్లూరు ఉపేందర్

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండల కేంద్రంలోని వనం వెంకట నర్సు మృతి చెందగా కుటుంబ సభ్యులకు, బంధువులకు సోమవారం శ్రీ పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ పుల్లూరు ఉపేందర్ గుప్తా పుల్లూరు నాగభూషణం జ్ఞాపకార్థం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వెంకట నర్సు కుటుంబాన్ని పరామర్శించారు. పుల్లూరు ఉపేందర్ దాతృత్వం పట్ల పలువురు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

## బేగంపేటలో జెల్ల పరమేష్ యువసేన సాయం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన నీల మల్లమ్మ మరణించగా సోమవారం కుటుంబానికి జెల్ల పరమేష్ యువసేన తరపున రూ.5వేల నగదు అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జెల్ల పరమేష్, యువసేన సభ్యులు కర్ణాకర్ ప్రసాద్, నాగరాజు, కమలాకర్, నగేషన, బాలు, జెల్ల బాలానర్సయ్య, గుర్రం రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికలు

*నూతనకల్,13మే,ప్రభాతవార్త:*

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పగడ్బంధీగా ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం పోలింగ్ కేంద్రాలను సందర్శించి మాటల్లాడారు. మండలంలో మొత్తంగా ఎన్నికలలో ఓటు వేసే ఓటర్లు పురుషులు 14280 ఉండగా, స్త్రీలు 14302 ఉన్నట్లు, మొత్తం 28582 మంది ఓటర్లు ఎన్నికల్లో ఓటు వేయడానికి 35 పోలింగ్ కేంద్రాలను నాలుగు సెక్టార్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్

*తిరుమలగిరి, మే 13, ప్రభాతవార్త :*



తిరుమలగిరి మండల కేంద్రంలోని ఫాతిమా స్కూల్లో టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కమల సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్.రఘునందర్ రెడ్డి మాఈజ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ మధు వీరన్న బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న చైర్మన్ దంపతులు

*తిరుమలగిరి, మే 13, ప్రభాతవార్త :*



తిరుమలగిరి మండలం అనంతారం గ్రామంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు దంపతులు సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న 90 ఏళ్ల వయో వృద్ధుడు

*నాగారం, మే 13, ప్రభాతవార్త :*



నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన 90 యేళ్ళ వయో వృద్ధుడు మేడబోయిన అంతయ్య సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధాప్యంలో కూడా ఓటు హక్కు వినియోగించుకోవడం గర్వంగా ఉందని ఆయన అన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా మండల పరిధిలోని ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో 38వ పోలింగ్ బూత్‌లో సోమవారం ఎమ్మెల్యే మందుల సామేలు కుటుంబ సమేతంగా వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమన్నారు.






## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే మందుల సామేలు దంపతులు

*తిరుమలగిరి, మే 13, ప్రభాతవార్త :*



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే మందుల సామేలు దంపతులు అడ్డ గూడూరు మండలం ధర్మారం గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో హాజరై తమ ఓటును సోమవారం వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

## ఓటర్లతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

*తిరుమలగిరి, మే 13, ప్రభాతవార్త :*



తిరుమలగిరి జెడ్‌పిహెచ్ ఎస్ పాఠశాలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లతో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సోమవారం మాట్లాడారు. పేదల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండాలు తమ బృహస్తండాలపై మోస్తూ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న ఎర్రజెండాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ ఉప్పలయ్య జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య నరసింహ పానగంటి శీను భిక్షం నీరుమాలయాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన కాంగ్రెస్ అభ్యర్థి

*తిరుమలగిరి, మే 13, ప్రభాతవార్త :*

తిరుమలగిరి మండల కేంద్రంలోని పోలింగ్ బూతులను కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం పరిశీలించారు. ఓటింగ్ సరళి గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై.నరేష్, కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, అంబేద్కర్ తదితరులు ఉన్నారు.



# గూడూరు మండలంలో పోలింగ్ ప్రశాంతం

## 72 శాతం పోలింగ్ నమోదు

*గూడూరు, మే 13, ప్రభాతవార్త*



మండలంలోని పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సోమవారం ప్రశాంతంగా జరిగింది. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా సోమవారం ఉదయం వాతావరణం చల్లగా మారడంతో ఉదయం నుండే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. నిర్దేశించిన సమయానికి మండలంలోని 51 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా మధ్యాహ్నం వరకు సరాసరిన 50 శాతం పోలింగ్ నమోదైంది. ఆ తర్వాత కొన్ని గంటల పాటు పోలింగ్ మందకొడిగా కొనసాగగా సాయంత్రం మళ్లీ వేగం పుంజుకుంది. మొత్తానికి మండల వ్యాప్తంగా 34476 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లుగా రాత్రి 8 గంటల వరకు అందిన అధికారిక సమాచారాన్ని బట్టి తెలిసింది. డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మురళీనాయక్‌లు మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించగా బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి మాలోతు కవిత కూడా కొన్ని గ్రామాలలో పర్యటించి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. మండలంలో అత్యధికంగా మదనాపురం గ్రామంలో 81.42 శాతం ఓటింగ్ నమోదైనట్లు తెలిసింది. ఇక్కడ 867 ఓట్లకు గాను 697 ఓట్లు పోలయ్యాయి. ఇక సమస్యాత్మక గ్రామంగా పోలీసులు గుర్తించిన గుండెంగ గ్రామంలోని ఒక బూత్‌లో 74 శాతం, మరో బూత్‌లో 77 శాతం ఓట్లు పోలైనట్లు తెలిసింది. అత్యల్పంగా గూడూరులోని 25వ బూత్‌లో (గ్రామపంచాయతి) 62 శాతం పోలింగ్ మాత్రమే జరిగినట్లు సమాచారం. పలు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లకు శివారు గ్రామాల నుండి ఓటర్లు కాలినడకన, ట్రాక్టర్లు, ఆటోల ద్వారా చేరుకున్నారు. మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారితిమ్మాపురం ఆదివాసీ గ్రామం నుండి ఓటర్లు ట్రాక్టర్‌పై పది కిలోమీటర్ల దూరంలోని మట్టెవాడ గ్రామంలో గల పోలింగ్ కేంద్రానికి చేరుకొని తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పొనుగోడు పోలింగ్





కేంద్రం వద్ద సోమవారం ఉదయం పోలింగ్ ప్రక్రియ ప్రారంభమయ్యేటప్పటికే ఓటర్ల రద్దీ కనిపించింది. అనారోగ్యంతో ఉన్న ఓ మహిళ ఓటు వేసేందుకు వచ్చి క్యూలో నిలబడి సొమ్మసిల్లి పడిపోగా వెంటనే ఆమెను 108లో ఆసుపత్రికి తరలించారు. బొద్దుగొండ శివారు ఎర్రకుంటతండాలో జెడ్పీటీసీ సుచిత్రబాలునాయక్ దంపతులు, మచ్చర్ల పోలింగ్ బూత్‌లో ఆ గ్రామానికి చెందిన జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో ఎంపిపి బానోతు సుజాత, పిఏసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డిలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తానికి మండల వ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.

## పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే

*గూడూరు, మే 13, ప్రభాతవార్త*



మండలంలోని పలు గ్రామాల్లో మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ సోమవారం పర్యటించి ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఆయన వెంట డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి కూడా గ్రామాలను పర్యటించగా పలువురు స్థానిక నాయకులు వీరిని అనుసరించారు. మండలంలోని బొద్దుగొండ, అప్పరాజుపల్లి, గోవిందాపురం, గూడూరు, భూపతిపేట, వెంగంపేట, చిన్నఎల్లాపురం, తీగలవేణి, లక్ష్మీపురం, నాయకపల్లి గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే అక్కడ ఓటర్లతో, కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడారు. ఓటర్లతో ఫోటోలు దిగి సందడి చేసారు. పూర్తి శాతం ఓటింగ్ జరిగే విధంగా కృషి చేయాలని ఆయన పార్టీ శ్రేణులను కోరారు.

## గుండెంగ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పీ

*గూడూరు, మే 13, ప్రభాతవార్త*



పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సమస్యాత్మకగా గ్రామంగా పోలీసులు గుర్తించిన మండలంలోని గుండెంగ గ్రామాన్ని సోమవారం ఉదయం జిల్లా ఎస్పీ రాంనాథ్ సుధీర్ కేకన్ ప్రత్యేకంగా సందర్శించారు. అక్కడ ఉన్న రెండు పోలింగ్ బూత్‌లలో కొనసాగుతున్న పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. అప్పటికే ఈ గ్రామంపై ప్రత్యేక దృష్టిని సారించిన స్థానిక పోలీసులు గ్రామంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడంతో పాటు సిఆర్‌పిఎఫ్ ఫోర్స్‌ను గ్రామంలో ఏర్పాటు చేసారు. కాగా ఈ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పీ స్థానిక పోలీసు అధికారులకు పలు సూచనలు జారీ చేసారు. మొత్తానికి ఆ గ్రామంలో కూడా నిర్దేశిత సమయంలో లోగానే పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

## ఆదర్శ పోలింగ్ కేంద్రాల్లో తగ్గిన పోలింగ్‌శాతం

*గూడూరు, మే 13, ప్రభాతవార్త*

మండలంలోని మూడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మాడల్ పోలింగ్ కేంద్రాల్లో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో పోలింగ్‌శాతం తగ్గింది. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఈ పోలింగ్ కేంద్రాల్లో నమోదైన పోలింగ్‌శాతాన్ని పరిశీలిస్తే ఈ సారి చాల తక్కువ పోలింగ్ నమోదైనట్లు తెలిసింది. గూడూరు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలోని గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 22వ పోలింగ్‌బూత్‌ను మహిళా మాడల్ పోలింగ్ బూత్‌గా ఏర్పాటు చేయగా అందులో గత అసెంబ్లీ ఎన్నికల్లో 74 శాతం ఓట్లు పోల్ కాగా ఈ పోలింగ్‌లో 66 శాతం పోలింగ్ మాత్రమే నమోదైనట్లు తెలిసింది. అదేవిధంగా గూడూరులోని గ్రామపంచాయతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన 25వ పోలింగ్ బూత్‌ను ఆదర్శ పోలింగ్ బూత్‌గా తీర్చిదిద్దగా అందులో అసెంబ్లీ ఎన్నికల్లో 74శాతం ఓటింగ్ జరగగా సోమవారం 62శాతం పోలింగ్ మాత్రమే నమోదైనట్లు తెలిసింది. ఇక మండలంలోని తేజావత్‌రాంసింగ్ తండాలోని పోలింగ్‌స్టేషన్ యూత్ మాడల్ కేంద్రంగా గుర్తించగా అందులో 72 శాతం పోలింగ్ నమోదైంది. గత అసెంబ్లీ పోలింగ్‌శాతంత పోల్చి చూస్తే 15శాతం ఓటింగ్ తక్కువగా నమోదైంది.

## ఉరి వేసుకుని మహిళా ఆత్మహత్య

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

రాంనగర్ గ్రామంలో చెట్టుకు ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య సంఘటన చోటు చేసుకుంది. స్థానిక వంగర ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం రామ్ నగర్ గ్రామానికి చెందిన దప్పు రవి భార్య అయిన దప్పు శోభ గతంలో అనారోగ్యం భరించలేక పురుగుల మందు తాగడంతో శరీరంలో ఇన్ఫెక్షన్ జరిగి ఇబ్బంది పెట్టడంతో దీర్ఘకాలిక మందులు వాడడం వలన మానసికంగా బలహీనం చెంది సోమవారం ఉదయం వ్యవసాయ బాయి దగ్గరికి వెళ్లి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందని మృతురాలు కూతురు దప్పు స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతురాలకు భర్త దప్పు రవి, కుమారుడు దప్పు ప్రవీణ్, కూతురు దప్పు స్వాతి ఉన్నారు.

# మండలంలో ప్రశాతంగా ముగిసిన పోలింగ్

*ఆత్మకూరు,మే13 ప్రభాతవార్త*

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది

ఈ సందర్భంగా ఓటర్లు ఓటు వేసేందుకు ఉత్సహంగా పోలింగ్ కేంద్రాలకు తరలించ్చి తమ ఓటు హక్కులను వినియోగించుకున్నారు.మండల వ్యాప్తంగా79,శాతం పోలింగ్ నామోదైనట్లు అధికారులు తెలిపారు.(కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ)

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఆత్మకూరు మండలం పెద్దాపూరు గ్రామంలో ఘర్షణ వాతావరణం నేలకొంది కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల నాయకులు పరస్పరం దాడులకు దిగారు.ఈ దాడుల్లో ఇరు పార్టీ నాయకుల్లో ఒకరిద్దరు స్వల్పంగా గాయపడినట్లు,రెండు పార్టీ నాయకులు ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ ఇరు పార్టీల నాయకులు ఫిర్యాదు చేసినట్లు,ఈ ఘర్షణపై విచారణ జరిపి కేసు నామోదు చేస్తామని సిఐ క్రాంతికుమార్ తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న భూక్య దంపతులు

*ములుగు, మే 13, ప్రభాతవార్త :*

భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును బిఆర్ఎస్ ములుగు నియో జకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ దంపతులు సోమవారం త స్వగ్రామమైన ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనకు సమానత్వాన్ని చాటి చెప్పేదే ఓటు హక్కు అని, తన విలువైన ఓటును బాధ్యతగా, భారతదేశ పౌరునిగా ఓటును హక్కును వినియోగించుకున్నామని తెలిపారు.

## రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

*వేములవాడ, ప్రభాతవార్త.*

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మ గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, తలనీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని తరించారు. స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు

కోదాడలో పోటెత్తిన ఓటర్‌లు

కోదాడ సెగ్మెంట్‌లో **75.15**శాతం పోలింగ్

ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి

తొలుత అక్కడక్కడా మొరాయించిన ఈవీఎంలు.. స్పందించిన ఎన్నికల అధికారులు

పోలింగ్ సరళి పరిశీలించిన నలగొండ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డి

పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

ఓటు హక్కు వినియోగించుకున్న మాజీలు వేనేపల్లి, బొల్లం





**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** కోదాడ అసెంబ్లీ సెగ్మెంట్‌లో నల్లగొండ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఐదున్నర గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభం కాగా అక్కడక్కడ ఈవీఎంలు మొరాయించాయి. కాగా కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ స్పందించి బెల్ ఇంజనీర్ల ద్వారా, మాస్టర్ ట్రైనర్ల ద్వారా యంత్రాల్లో లోపాలను సవరించి పోలింగ్ సజావుగా సాగేందుకు తీవ్రంగా కృషి చేశారు. కోదాడ సెగ్మెంట్‌లో తొలి రెండు గంటల్లో మందకొడిగా కొనసాగిన పోలింగ్ ఆ తర్వాత ఊపు అందుకుంది. వాతావరణం మారి చల్లబడడంతో ఓట్లు వేసేందుకు జనం పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఎలక్షన్ కమిషన్ ఓటర్లను చైతన్య పరిచేందుకు యువ మోడల్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో చైతన్యవంతులై ఓటింగ్‌కు పోటెత్తారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 75.15 శాతం పోలైనట్లు ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో సూర్యనారాయణ తెలిపారు.

**కోదాడలో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి ఉత్తమ్ దంపతులు**

కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డులో గల గ్రెస్ వ్యాలీ స్కూల్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పోలింగ్ శాతం మందకొడిగా ఉందని ఆవేదన వ్యక్తం చచేశారు. ప్రతి ఒక్కరూ బయటికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు వినియోగించకపోతే దేశంలో ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడుతుందన్నారు. తాను ఓటు వేశానని, మీరు కూడా ఓటు వేయాలి అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటింగ్ సరళిని పరిశీలించిన పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఓటింగ్ సమాచారాన్ని తెలుసుకున్నారు.

**డిఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు...**

నియోజకవర్గంలోని 294 పోలింగ్ కేంద్రాల వద్ద డీఎస్పీ శ్రీధర్ రెడ్డి పర్యవేక్షణలో గట్టి పోలీస్ బందబోస్తు నిర్వహించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బలగాలు గస్తీ నిర్వహించాయి. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో ఎన్నికల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# వెల్లివిరిసిన ఓటరు చైతన్యం

**ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు**

**ప్రభాతవార్త సూర్యాపేట:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఓటింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. సోమవారం సూర్యాపేటలోని కృష్ణా నగర్ 66 పోలింగ్ కేంద్రంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు, అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా రామన్ కాన్సెప్ట్ హై









స్కూల్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్.లత ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయంలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైనదని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని పేర్కొన్నారు. ఉదయం నుంచే ఓటర్ల చైతన్యం వెల్లివిరిసిందని అధిక సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరి ఉన్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఓటు హక్కు వేసుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. తదుపరి స్థానిక పిడబ్ల్యూడి ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటింగ్ సరళి, ఏర్పాట్లను పరిశీలించి ఎన్నికల సిబ్బందికి సూచనలు, సలహాలు చేవారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్‌ను జిల్లా యస్.పి. రాహుల్ హెగ్డేతో కలసి 13-నల్లగొండ, 14-భువనగిరి పార్లమెంట్ పరిధిలో గల అసెంబ్లీ సెగ్మెంట్ల పరిదీలలో గల పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు. అన్ని కేంద్రాల్లో సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ జరుగుతున్నందున ఓటర్లు సమయం మించిపోయే వరకు వేచి ఉండకుండా ముందస్తుగానే పోలింగ్ కేంద్రాలకు విచ్చేసి అమూల్యమేన ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అంతకుముందు సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మణిక్యరావు సూర్యవంశీ అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంకతో కలసి 13 నల్లగొండ పార్లమెంట్ పరిధిలో గల అసెంబ్లీ సెగ్మెంట్‌లలో గల పోలింగ్ కేంద్రాల్లో జరిగే పోలింగ్ సరళిని వెచ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిశీలించారు. పోలింగ్ సరళి తెలిసే విధంగా చేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఈ.ఓ అప్పారావు, డిఆర్.డిఓ మధుసూదన్ రాజు, డి.పి.ఓ సురేష్ కుమార్, ఆర్.డి.ఓ వేణుమాధవ్, తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఏ.ఓ సుదర్శన్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు 11 మంది అభ్యర్థులు ఉపసంహరణ







**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి :** వరంగల్- ఖమ్మం- నల్లగొండ శాసనమండలి నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నామినేషన్ల ఉపసంహరణ ముగిసింది. సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నల్లగొండ కలెక్టరేట్‌ల అభ్యర్థులు ఖమ్మం-నల్లగొండ శాసనమండలి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల ఉపసంహరణ పత్రాలను అసిస్టెంటన రిటర్నింగ్ అధికారి, ములుగు జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ కి సమర్పించారు. నామినేషన్‌లను ఉపసంహరించుకున్న పదకొండు మంది అభ్యర్థులు

వివరాలు: 1). బండారు నాగరాజు, యువతరం పార్టీ, స్వతంత్ర అభ్యర్థులు 2). కేదారి మేకల, 3). చీదల్ల వెంకట సాంబశివరావు, 4). పోతుల ప్రార్థన, 5). పోతుల యాదగిరి, 6). ధైద సోమ సుందరం, 7), సోమగాని నరేందర్, 8). గంగిరెడ్డి కోటిరెడ్డి, 9). రేకల సైదులు, 10). జన్ను భరతన, 11). రత్నం ప్రవీణ్ లు ఉన్‌లు.

# ఈవీఎంల రిసెప్షన్ కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హరిచందన**



**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** సోమవారం ఆమె అనిశెట్టి దుప్పలపల్లిలోని పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కౌంటింగ్ చేయాలని, పోలీస్ సెక్యూరిటీకి అవసరమైన వసతి, షామియానాలు ఏర్పాటు చేయాలని, వర్షం వచ్చిన ఇబ్బంది కాకుండా అవసరమైనన్ని టార్పలిన్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈవీఎంలను స్వీకరించే సందర్భంలో సిబ్బందికి, సెక్టోరల్ అధికారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చెప్పారు. నల్లగొండ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి భద్రపరిచే ఈవీఎంల స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలు, ఎన్నికల పరిశీలకులు వసతిని పరిశీలించారు. పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ భూమన్న తదితరులు ఉన్నారు.

